ప్రజాశక్తి

బుధవారం 1 అక్టోబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

గూగుల్.. భూములు గోల్‌మాల్

గూగుల్ డేటా సెంటర్ రానున్న తర్లువాడ కొండ సమీప భూములు

- రీ సర్వేతో తర్లువాడ దళితుల్లో పెరిగిన ఆందోళన
- ఎఐ టెక్నాలజీ ఆధారిత కంపెనీల్లో పెద్ద మొత్తంలో ఉద్యోగాలా ?
- ప్రజలకు భ్రమలు కల్పించేలా ప్రభుత్వ ప్రకటనలు
- ఆనందపురంలో 1000 మెగావాట్ల డేటా సెంటర్‌పై రిటైర్డ్ ఐఎఎస్ ఇఎఎస్.శర్మ విస్మయం
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ జిల్లా ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో గూగుల్ కంపెనీ కోసం దళితుల సాగులో ఉన్న వందల ఎకరాల భూమిని లాక్కునేందుకు గట్టి ప్రయత్నాలు సాగుతున్నాయి. దీంతో స్థానిక రైతులు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు. ఏళ్ల తరబడి తమ సాగులో ఉన్న భూములను 'ల్యాండ్ పూలింగ్' పేర లాక్కోవద్దంటూ పదేపదే జిల్లా కలెక్టర్‌ను, రెవెన్యూ అధికారులను వేడుకుంటున్నారు. 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గూగుల్ డేటా సెంటర్ కోసం ఇక్కడ మొదట 100 ఎకరాలు, తర్వాత 200, తాజాగా 300 ఎకరాలకుపైగా భూములు కావాలంటూ, అభివృద్ధి కోసమే ఇదంతా చేస్తున్నామంటూ చెబుతోంది. అధికార పార్టీ నేతలు ఆ దిశగానే తీవ్ర యత్నాలు సాగిస్తున్నారు. ఈ భూ వ్యవహారంపై స్థానిక భీమిలి ఎంఎల్ఎ గంటా శ్రీనివాసరావు, తర్లువాడ సర్పంచ్ బిఆర్‌బి. నాయుడు పదేపదే పావులు కదుపుతుండడం, రెవెన్యూ ఉన్నతాధికారులతో నిత్యం సమీక్షలు నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. గూగుల్‌ను రానిస్తే ఆనందపురం మండలం రూపురేఖలే మారిపోతాయంటూ వారు ఒత్తిడి తెస్తున్నారు.

వాస్తవానికి తర్లువాడలో ఏళ్ల తరబడి అత్యధిక భూమి దళితుల సాగులో వంద ఎకరాలపైనే ఉంది. నష్టపరిహారం ఎకరాకు రూ.50 లక్షలకు పైగా ఇస్తామని, తాజాగా ఎకరాకు మరో రూ.2.55 లక్షలను ప్రభుత్వం పెంచుతుందని టిడిపి ఎంఎల్ఎ గంటా ఈ నెల 29న విశాఖపట్నం ఆర్‌డిఒ, తహశీల్దార్‌లతో మిగతా 2లో..

జివిఎంసి 76వ వార్డులో పాదయాత్ర చేస్తున్న సిపిఎం నాయకులు

అదాని సిమెంట్ ఫ్యాక్టరీని ఆపాలి

సిపిఎం ఆధ్వర్యాన పలుచోట్ల పాదయాత్రలు వార్తలు 4లో..

'స్త్రీ శక్తి' మరింత సమర్థవంతం

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఎపిఎస్ ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం విశాఖ జిల్లాలో ఉన్న వాల్తేరు, గాజువాక, స్టీల్ సిటీ, సింహాచలం, విశాఖపట్నం డిపోలలో ఆయన పర్యటించి సిబ్బందితో మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని అధిగమించి, సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ గంగాధర్, డిపో మేనేజర్లు సుధాకర్, సింహాచలం, శరత్‌బాబు, సూపర్‌వైజర్లు, అధికారులు పాల్గొన్నారు.

జోరుగా అక్రమ నిర్మాణాలు

వార్త 3లో..

బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు చేయొద్దు

వార్త 7లో..

పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ తగదు

వార్త 4లో..

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై నిరసనలు

అనకాపల్లిలో నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఖండిస్తూ వైసిపి ఆధ్వర్యాన విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో మంగళవారం నిరసనలు తెలిపారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రంలోని 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విరమించాలని, వాటిని ప్రభుత్వ రంగంలోనే నిర్మించాలని వైసిపి రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు డిమాండ్ చేశారు. విశాఖలోని ఎల్‌ఐసి కార్యాలయ దరి అంబేద్కర్ విగ్రహం వద్ద వైసిపి ఎస్‌సి సెల్ ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయ వాడలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్మృతి వనం స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాన్ని ఆపాలని కోరారు. బోని శివరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి నియోజవర్గాల సమన్వయకర్తలు మళ్ల విజయ ప్రసాద్, వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్య, మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ కె.సతీష్, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, తాడి జగన్నాధ రెడ్డి, బొల్లవరపు జాన్ వెస్లీ, పేర్ల విజయచంద్ర, అల్లు శంకర్‌రావు, రొంగలి జగన్నాధం, పేడాడ రమణి కుమారి పాల్గొన్నారు.

అలాగే వైసిపి దక్షిణ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి మిగతా 2లో..



రూ.5 కోట్ల కరెన్సీతో మహాలక్ష్మి అలంకరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఓల్డ్‌టౌన్ కురుపాం మార్కెట్ ప్రాంతంలో పురాతన కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజైన మంగళవారం అమ్మవారిని రూ.5 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో శ్రీమహాలక్ష్మి రూపంలో అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. దేవస్థాన సంఘ అధ్యక్షులు ఆరిశెట్టి దినకర్, కార్యదర్శి పెనుగొండ కామరాజు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో తెల్లవారుజామున అమ్మవారికి అభిషేకం చేసి మిగతా 2లో..

నవంబర్‌లో విశాఖలో సిఐఐ సదస్సు

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న గండి బాబ్జీ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ వేదికగా నవంబర్‌లో సిఐఐ సదస్సు జరగనుందని, దీనికి అంతర్జాతీయ వ్యాపార దిగ్గజాలు హాజరు కానున్నారని టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జీ తెలిపారు. మంగళవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మరోసారి రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు రానున్నాయని, సిఐఐ సదస్సు ఇందుకు దోహదపడనుందని అన్నారు. కూటమి ప్రభుత్వం జిఎస్‌టి సంస్కరణలు చేయడంతో ప్రజలు ఏ విధంగా లబ్ధి పొందుతున్నారో తెలియజేయడానికి పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయటం కోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సూపర్ జిఎస్‌టి, సూపర్ సేవింగ్ పేరిట విశాఖలో ఈ నెల 26 నుంచి వచ్చే నెల19 వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, రాష్ట్ర వైద్యసేవ చైర్మన్, పార్టీ దక్షిణ ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోరాడ రాజబాబు, పెతకంశెట్టి మోహిత్ నరసింహ, విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, శరగడం రాజశేఖర్, జిల్లా కమిటీ నాయకులు పైల ముత్యాలనాయుడు, గొంప సత్యనారాయణ, విల్లూరి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

గూగుల్.. భూములు గోల్‌మాల్

నిర్వహించిన సమావేశంలో చెప్పారు. రైతులు మాత్రం భూములు ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారు.

గ్రామంలో సభ జరగలేదు..!

'గతంలో గ్రామసభ నిర్వహించారు. అయితే అది మా గ్రామంలో జరగలేదు. సచివాలయంలో జరిగింది. బిసి అగ్రకులాల వారే అత్యధికంగా అక్కడికి వచ్చారు. భూముల్లేనివారు ఎలా వస్తారని మాకు అనుమానం కలిగింది. అప్పటికప్పుడు వారి పేర్లమీద భూములు ఆక్రమించినట్లు (ఎంక్రోచ్‌మెంట్స్) పత్రాల కోసం వారిని సమీకరించినట్టు మాకు అర్థమైంది. మా భూముల రీ సర్వేకు తొలి నుంచీ మేం అభ్యంతరం చెప్పాం. పోనీ రీ సర్వేతో భూములు సరిచేశారా ? అంటే మా భూమి ఒకచోట.. సర్వే నెంబరు మరోచోట ఉన్నట్టు తేల్చేశారు. ప్రశ్నిస్తే అదంతే ? అంటూ రెవెన్యూ అధికారుల నుంచి సమాధానం వినిపిస్తోంది. దీంతో గూగుల్ పేరుతో మా భూములకు ఎసరొస్తుందని మాలో భయాందోళన మరింతగా పెరిగింది. సచివాలయంలో ఆ జాబితాలు అంటించారు. ఈ జాబితాపై మాకు అంగీకారం ఇప్పటికీ లేదు' అని తర్లువాడ దళిత రైతు కొండ్రు గణేష్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. తర్లువాడ సర్పంచ్ బిఆర్‌బి.నాయుడు మాట్లాడుతూ 'కంపెనీ రావాలి. ఉద్యోగాలు రావాలి. రైతులు నష్టపోకూడదు' అని అన్నారు.

ఎఐతో ఉద్యోగాలెలా సాధ్యం ?

- రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇఎఎస్.శర్మ

తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం రాజకీయంగా జరుగుతోన్న తాజా ప్రయత్నాలపై రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇఎఎస్.శర్మ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడుకు మంగళవారం లేఖ రాశారు. లేఖలో పలు ప్రశ్నలు సంధించారు. ఆ లేఖ సారాంశాన్ని పరిశీలిస్తే.. 'విశాఖలో గూగుల్ స్థాపించబోతున్నట్లు చెబుతున్న 1000 మెగావాట్ల డేటా సెంటర్‌కు రోజూ 2.7 నుంచి 4.1 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం. జివిఎంసి దీన్ని అందిస్తే విశాఖ నగర ప్రజలకు తాగునీటి ఇబ్బంది ఎదురవుతుంది. ప్రభుత్వం ఈ కంపెనీ విషయంలో పున:పరిశీలన చేయడం అవసరం. పైగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పెద్ద మొత్తంలో ఉద్యోగాలు వస్తాయనే ప్రచారం జరుగుతోంది. ఇది నిజం కాదు. ఎఐతో పనిచేసే కంపెనీలకు మనుషులెందుకు ?. ఎకరా భూమిని 90 పైసలకే దక్కించుకున్న టిసిఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటివి మన దేశంలో ఉద్యోగులను నిర్దాక్షిణ్యంగా తీసేసిన అనుభవాలు చూశాం. ప్రపంచంలోనూ ఉద్యోగులను ఐటి కంపెనీలు తొలగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎఐతో పనిచేసే గూగుల్ ఉద్యోగాలిస్తుందనే భ్రమలు కల్పించడం సరైంది కాదు' అని ఆ లేఖలో శర్మ తెలిపారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై నిరసనలు

గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు డాబాగార్డెన్స్ మెయిన్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిపై ఉన్న అక్కసుతోనే చంద్రబాబు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు. ఆర్థిక స్థోమత లేని వారు వైద్య విద్య ఎలా అభ్యసిస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ చైర్మన్ బొల్లవరపు జాన్ వెస్లీ, కొండా రాజీవ్ గాంధీ, దొడ్డి రామానంద్ పాల్గొన్నారు.

అనకాపల్లి : స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసిపి నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ మెడికల్ కళాశాల నిర్మాణానికి నిధుల కొరత ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఆయన ప్రభుత్వంలో ఏనాడూ ఒక మెడికల్ కళాశాల నిర్మాణం జరగలేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానీ, నాయకులు కొణతాల మురళీకృష్ణ, జాజుల రమేష్, కెఎం.నాయుడు, వేగి త్రినాథ్, బొడ్డేడ శివ, విల్లూరి శివ సూర్యనారాయణ, పల్లెల సాయికిరణ్, ఆడారి గణపతి పాల్గొన్నారు.

రూ.5 కోట్ల కరెన్సీతో మహాలక్ష్మి అలంకరణ

108 స్వర్ణపుష్పాలతో నివేదన చేశారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో సుమారు 6 కిలోల స్వర్ణాభరణాలు, బంగారు చీర, బంగారు కిరీటం, బంగారు పాదాలు, బంగారు బిస్కెట్లు, 10 కిలోల వెండి వస్తువులు, వెండి బిస్కెట్లతో పాటు రూ.5 కోట్లు విలువ చేసే కరెన్సీతో చేసిన అమ్మవారి అలంకరణను చూసేందుకు భక్తులు తరలివచ్చారు. ఉత్సవ కమిటీ చైర్మన్లు సురేష్‌కుమార్, సుగ్గ శివ, కంకటాల సతీష్ మాట్లాడుతూ 23 సంవత్సరాల నుంచి ఈ విధంగా అలంకరిస్తున్నామన్నారు. సాయంత్రం బాలాత్రిపురసుందరి నత్యనికేతన్ వారిచే కూచిపూడి నృత్యప్రదర్శన నిర్వహించారు.

'లోక్ కల్యాణ్'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఎంవిపి,కాలనీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన లోక్ కల్యాణ్ ప్రయోజనాలను వీధి విక్రయదారులు సద్వినియోగం చేసుకోవాలని జివిఎంసి యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ సత్యవేణి మంగళవారం ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీధి విక్రయదారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పిఎం స్వానిధి రుణాలు, డిజిటల్ లావాదేవీలపై లబ్ధి, క్రెడిట్‌కార్డులు, ఎఫ్ఎస్ఎస్ ఎఐ సర్టిఫికెట్లు, సోషియో ఎకానమీ సర్వే, జిఎస్‌టి తదితర ప్రయోజనాలను కల్పిస్తున్నామన్నారు. సంబంధిత అంశాలపై స్ట్రీట్ వెండింగ్ కమిటీ సభ్యులు, వీధి విక్రయదారులకు అవగాహన కల్పించేందుకు నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ ఎన్‌యుఎల్ఎమ్ 2.0 ఆధ్వర్యంలో లోక్ కల్యాణ్ మేళాను నిర్వహించామన్నారు.

ఇండియా-యుకె ఆర్థిక వాణిజ్య ఒప్పందంతో మేలు

విసెజ్ ఆధ్వర్యాన జరిగిన సదస్సులో పాల్గొన్న ప్రముఖులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం ప్రత్యేక ఆర్థిక మండలి (విసెజ్) మంగళవారం ఉదయం విశాఖలోని హోటల్ నోవాటెల్ వేదికగా ఇండియా - యుకె సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందంపై ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. విసెజ్ జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్ రోష్ని కొరటి మాట్లాడుతూ ఈ ఒప్పందంపై ఎగుమతిదారులలో అవగాహన కల్పించడానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ ఆదేశాలతో ఈ ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. విసెజ్ జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాస్ ముప్పాల మాట్లాడుతూ ఈ ఒప్పందంలోని కీలక అంశాలను వివరించారు. వస్తువులకు సుంకం లేని యాక్సెస్, మూల నియమాలు, ప్రజా సేకరణ, సేవలకు మార్కెట్ యాక్సెస్, డబుల్ కంట్రిబ్యూషన్ కన్వెన్షన్‌పై వివరించారు. కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ ఇండియా-యుకె సిఇటిఎ అమలు వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని ఎగుమతిదారులు ఎలా ప్రయోజనం పొందుతారో పేర్కొన్నారు. రాయల్ బరో ఆఫ్ కెన్సింగ్టన్, చెల్సియా డిప్యూటీ మేయర్ ఆరియన్ ఉదయ్ అరేటి మాట్లాడుతూ భారతీయ ఎగుమతిదారులు నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచడంపై కృషి చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా 'ఇండియా - యుకె సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందంలో భారతీయ ఎగుమతిదారులకు అవకాశాలు' అనే అంశంపై విసెజ్ డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ ఎవి.శివప్రసాదరెడ్డి ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. అందులో ఇండియా - యుకె వాణిజ్య గతిశీలత, సిఇటిఎ ముఖ్య లక్షణాలు, భారతీయ ఎగుమతిదారులకు రంగాల వారీ అవకాశాలను వివరించారు. కార్యక్రమంలో శ్రావణ్ షిప్పింగ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సాంబశివరావు, ఇపిసిఇఎస్ చైర్మన్ శ్రీకాంత్ బాడిగ పాల్గొన్నారు.

దసరాకు ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దసరా సందర్భంగా నెలకొన్న ప్రయాణికుల రద్దీని క్రమబద్ధీకరించినందుకు ఈస్ట్ కోస్ట్ రైల్వే జగదల్పూర్ - దంతెవాడ మధ్య ఈ నెల 1 నుండి 4 వరకు ఆరు ప్రత్యేక జనసాధారణ రైళ్లను నడపాలని నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం రైల్వే అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకారం.. రైలు నెంబర్ 08511 జగదల్పూర్ - దంతెవాడ ప్రత్యేక రైలు ఈ నెల 2 నుంచి 4వ తేదీ వరకు ఉదయం 8:15 గంటలకు జగదల్పూర్‌లో బయలుదేరి 11.00 గంటలకు దంతెవాడ చేరుకుంటుంది. తిరుగు దిశ లో రైలు నెంబర్ 08512 దంతెవాడ - జగదల్పూర్ ప్రత్యేక రైలు ఉదయం 11.30 గంటలకు దంతెవాడ నుండి బయలుదేరి మధ్యాహ్నం 14.25 గంటలకు జగదల్పూర్ చేరుకుంటుంది.

రైలు నెంబర్ 08513 జగదల్పూర్ - దంతెవాడ ప్రత్యేక రైలు ఈ నెల 1 నుండి 4వ తేదీ వరకు మధ్యాహ్నం 14.25 గంటలకు జగదల్పూర్ నుండి బయలుదేరి సాయంత్రం 17.30 గంటలకు దంతెవాడ చేరుకుంటుంది. తిరుగు దశలో 08514 దంతెవాడ - జగదాల్పూర్ ప్రత్యేక రైలు సాయంత్రం 18.00 గంటలకు దంతెవాడ నుండి బయలుదేరి రాత్రి 20.45 గంటలకు జగదల్పూర్ చేరుకుంటుంది.

రైలు నెంబర్ 08515 జగదల్పూర్ - దంతెవాడ ప్రత్యేక రైలు ఈ నెల 1 నుండి 3వ తేదీ వరకు రాత్రి 10 గంటలకు జగదల్పూర్ నుండి బయలుదేరి మధ్య రాత్రి 12.45కు దంతెవాడ చేరుకుంటుంది. తిరుగు దిశలో రైలు నెంబర్ 08516 దంతెవాడ - జగదల్పూర్ ప్రత్యేక రైలు అక్టోబర్ 2 నుంచి 4వ తేదీ వరకు ఉదయం 5 గంటలకు దంతెవాడ నుండి బయలుదేరి 7.45 గంటలకు జగదల్పూర్ చేరుకుంటుంది.

ఈ ప్రత్యేక రైళ్లన్నీ 8 జనరల్ సెకండ్ క్లాస్‌తో పాటు రెండు సెకండ్ క్లాస్ లగేజ్ కోచ్ కలిగి ఉంటాయని, ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఈస్ట్ కోస్ట్ రైల్వే అధికారులు కోరారు.

మహారాజశ్రీ విజయవాడ 3వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
O.S. No. 118/2023

Between :
State Bank of India, Rep. by its Branch Manager, Bhavanipuram Branch, Vijayawada-520012 .... Plaintiff
And
Palla Venkata Ramana, S/o Appa Rao, C/o Ajnomoto Bio Pharma Sciences India (P) Ltd., Plot No. 121 (Part) and 122, Ramky Pharma City India Ltd. SEZ, Parawada Mandal, Visakhapatnam - A.P- 531019. ..... Defendant

పై నెంబరు దావా బ్యాంకువారు మీ పై రూ. 11,63,957/- లకు మరియు ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసివున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకునే నిమిత్తం ది. 27-10-2025వ తేదీకి వాయిదా అయివున్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇట్లు
డా॥ ధారా సత్యనారాయణ
వాది బ్యాంకు తరపు న్యాయవాది,
మొగల్‌రాజపురం
విజయవాడ. **విజయవాడ - 520010.**
ది.29-9-2025 **సెల్ నెం. 9440320435**

IN THE HON'BLE COURT OF I ADDL. CIVIL JUDGE(SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
A.S. 90/2023

Between:
Sri Doddi Madhusudhana Rao ...Appellant
And:
M/s. Sankarnarayana Constructions, Rep. by its Proprietor Ch. Tejeswara Rao & another ...Respondents

NOTICE

To,
R-1:M/s. Sankarnarayana Constructions
Rep. by its Proprietor
Ch. Tejeswara Rao,
S/o. M. Janaki Rao,
D.No.39-22-28/4,
Kalinganagar, Madhavadara,
Visakhapatnam
R-2: Ch. Tejeswara Rao,
S/o. M. Janaki Rao,
Aged about 55 years,
R/at D.No.39-22-28/4, Kalinganagar,
Madhavadara, Visakhapatnam

Please take notice that the above named appellant filed the above appeal against the Decree and Judgment passed in O.S.905/2021, dated 22-02-2023 by the Hon'ble Principal Junior Civil Judge at Visakhapatnam. The Hon'ble Court was pleased to issue notice through this paper publication and the above matter stands posted to **15-10-2025** for your appearance both of you have to attend either in person or through your counsel on that day at about **10:30 A.M** in the above stated Hon'ble Court, failing which the matter will be decided in your absence.

G. RADHA KRISHNA MURTHY,
Advocate
Allipuram, Visakhapatnam.
Cell: 9848265567

IN THE HONOURABLE COURT OF PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT GAJUWAKA
I.P. No. 8 of 2025

Between:
Pothuraju Lakshmi ... Petitioner
And:
P.Nagavali & 38 Others ... Respondents
To
1. P.Nagavali, W/o. Pragada Appala Swamy, D.No. 27-2-78, Official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam
2. Sabbaneni Gayathri, W/o. Rambabu Sabbaneni, D.No.27-2-75, Official Colony,Sriram Nagar, Gajuwaka, Visakhapatnam.
3. Bairisetty Suseela (Sulochana), W/o. Jeevan Bairisetty (Late) D.No.27-2-74/2,Official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam.
4. Athmakuri Dhanalakshmi, W/o. Dharagiri Rao, D.No.27-2-93 Official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam.
5. Apari Kanaka Durga Venkata Lakshmi , W/o. Gowri Shankar, D.No.27-2-65, Official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam.
6. Saragadam Devi, W/o. S.Chinna Venkata Ramana Babu D.No.27-2-66/2,Official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam-26.
7. Kottana Shanthi (Santhamma), W/o Kottana Appala Swamy, D.No.27-2-65, Official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam.
8. Nachireddy Lakshmi, W/o.N.Appala Naidu, D.No.27-2-65 Official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam.
9. Dara Krishna Murthy (Bujji), S/o. Paul, D.No.27-2-59, D.No.27-2-65, Official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam.
10. Akula Jaya Lakshmi, D/o A.Narsimha Murthi, Official Colony, Sriram Nagar, Gajuwaka,Visakhapatnam.
11. Kokkligadda Dhana Lakshmi, W/o. K. Appa Rao, D.No.27-3-6/2, Official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam-26.
12. Vadada Sarvani, W/o. V.Srinivas, D.No.27-3, Official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam-26.
13. Muthumarri Mallina,W/o M.Srinivasulu, D.No.25-1-9/1, Bharat Nagar, Chinnagantayada, Old Gajuwaka, Visakhapatnam-530044.
14. Pattem Raju, S/o. P.Satyanarayana (late), D.No.27-2-87/3/1, Official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam-26.
15. Pydipala Varalamma, W/o. Apparao, Official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam-26.
16. Adhi Reddy Suseela, W/o. A.Ravi Kumar (Late), D.No.27-3-108,official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam-26.
17. Rathnam, W/o Narasimha (late), D.No.25-1-9/1, Bharat Nagar, Chinna Gantayada, Old Gajuwaka, Visakhapatnam-44.
18. Lakshmi, w/o Krishna Rao , D.No.27-3-87, official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam-26.
19. R. Padma, W/o. R.Sreeni Babu, D.No.27-37, Official Colony, Sriram Nagar, Gajuwaka, Vsp-26.
20. Seethini Lakshmi, W/o S.P. Rao, D.No. 25/3/108 RHC7,Gopala Reddy Nagar, Chinna Nadupur, Pedda Gantyada, Gajuwaka, Visakhapatnam26.
21. Shaik Madeena, S/o. Sk.Musthan, Gajuwaka Junction, Gajuwaka, Visakhapatnam.
22. Jaggupalli Shanmukha Madhu, S/o. J Srinivasa Rao, D.No.27-2-34, Sita Ram Nagar, Chinnagantyada, Gajuwaka, Visakhapatnam-26.
23. Venkat Lakshmi Mattaparthi, W/o. M.Venkata Rao, D.No.27-2-37, SitaramaNagar, Chinnagantyada, Gajuwaka, Visakhapatnam-26.
24. Sandrani Venkata Lakshmi, W/o S Chinna Rao, D.No.24-112-14, Near Jaggu Junction, Chinna Gantyada, Gajuwaka, Visakhapatnam-26.
25. Chanti, W/o Satyanarayana, D.No.27-2-107/1, Sriram Nagar, Chinnagantyada, Gajuwaka, Visakhapatnam-26.
26. T.S.S.N. Raju, S/o T.Raju, D.No.1-7/1-1/417, Jogisanithota, Cantonment, Vizianagaram-535003.
27. Mattaparthi Durga Sireesha, W/o. M.Venkata Suresh, D.No.27-2- 37,official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam-26.
28. Baggu Anusha, W/o. B.Anandh Vidya Sagar, d32, D.No.27-2-38, official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam-26.
29. Sadamalla Manohar, S/o. Anandh Rao, D.No.27-2-43, official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam-26.
30. Haridasula Rama Lakshmi, W/o. H.Narayana Rao, D.No.27-2-46, Official Colony, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam-26.
31. Geddam Nagamani, W/o. Geddam Veera Raju, D.No.24-89-12/4, Kanithi Road, Gonthivanipalem, Gajuwaka, Visakhapatnam-26.
32. S.Baby, W/o Saraswathi, D.No.3-9/1, Maredupudi Colony, Anakapalli, Visakhapatnam-531019.
33. Annana Vijaya, W/o. A.Tualasi Das, D.No.27-4-70, Old Karnavanipalem, Sundarayya Colony, Gajuwaka, Visakhapatnam-26.
34. Korlapudu Padma, W/o. K.Chalapathi Rao, D.No.14-16-10/5, Nethaji Nagar, Peddagantyada, Gajuwaka, Visakhapatnam-530044.
35. Bathula Anuradha, W/o. Bathula Durga Rao, D.No.5-75, GollaVeedhi, S Rayavaram, Anakapalli, 531060.
36. Pothuraju Nagaraju, S/o Pothuraju , Business, D.No.12-9 , AKC Colony, Scindiya, Visakhapatnam-26.
37. Bandaru Govindha Raju, S/o. B.Apparao, D.No.13-6-22(13-622), Arilova Parvathi Nagar, Near Ramaolayam,Visakhapatnam-530040,
38. Indala lakshmi, W/o I.Suribabu, D.No.53-20-21/3, Chaitanya Nagar, Maddilapalem, Visakhapatnam-530013.
39. Indala Atchibabu,S/o. I.Apparao, D.No.53-20-21/3, Chaitanya Nagar, Maddilapalem, Visakhapatnam-530013.

NOTICE

The Public are hereby informed that the above named petitioner i.e., Pothuraju Lakshmi, W/o Pothuraju Pydibabu, D.No. 27-2-84, 100 feet Road, Sriram Nagar, Gajuwaka, Visakhapatnam filed the above Insolvency Petition I.P.No.8/2025 against P.Nagavali and 38 Others on the file of Principal Civil Judge (Senior Division) Gajuwaka so public hereby informed that if any person who have interest or any objections can be raised in above matter to appear before the Honourable Court on **14-10-2025 at 10.30 AM** and file objections fo claim, in person or through advocate, failing which the Honourable Court decide the Same in your absence and proceed for further hearing.

(BY ORDER OF THE HONOURABLE COURT)
Sri M V S ANIL KUMAR RAJAGIRI,
Sri PASILI BHARAT KUMAR,
Sri PENTAKOTA DILEEP KUMAR,
Advocates, D.No. 45-46-22, Srinivasnagar, Akkayyapalem, Visakhapatnam-530016

జోరుగా అక్రమ నిర్మాణాలు

దారపాలెంలో అనధికారికంగా నిర్మిస్తున్న అదనపు అంతస్తు

- అనుమతులు లేకుండానే అనధికార అంతస్తులు
- అంతా తానై నడిపిస్తున్న వార్డు ప్రజా ప్రతినిధి భర్త

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు పరిధి దారపాలెంలో పుట్ట గొడుగుల్లా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. అనుమతులు తీసుకోకుండానే అనధికార అంతస్తులు పేక మేడల్లా నిర్మించేస్తున్నారు. మరికొంత మంది గెడ్డలను సైతం కప్పేసి దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారు. వార్డు ప్రజా ప్రతినిధి భర్తే అన్నీ తానై దగ్గరుండి నడిపిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా జివిఎంసి టౌన్‌ప్లానింగ్ సచివాలయ సిబ్బంది, అధికారులు, రెవెన్యూ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడంతో జివిఎంసి ఆదాయానికి భారీగా గండిపడుతోంది. రహదారి పక్కన జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న వారిపై ఆక్రమణల పేరుతో తొలగిస్తున్న జివిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారులు అనధికార, అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దారపాలెంలో అనుమతులు లేకుండా అనధికార అంతస్తులు, రెవెన్యూకు చెందిన గెడ్డలను ఆక్రమించి అంతస్తులు నిర్మిస్తున్నా వారిపై చర్యలు కానరావడంలేదు. ఇక్కడ చేపడుతున్న అక్రమ నిర్మాణాల్లో రాజకీయ జోక్యం ఎక్కువగా కనిపిస్తోంది. ఇక్కడి రెవెన్యూ స్థలాల ఆక్రమణలతో పాటు అనధికార నిర్మాణాలతో ఈ ప్రాంతం నిత్యం వార్తల్లో నిలుస్తోంది. ఇక్కడ జరుగుతున్న ప్రతి నిర్మాణం, ఆక్రమణలు ఇటీవల వైసిపి నుంచి టిడిపిలోకి మారిన ప్రజా ప్రతినిధి భర్త, మరికొందరు టిడిపి వార్డు చోటా నాయకులు ఎమ్మెల్యే పేరు చెప్పి సచివాలయ సిబ్బందిని భయపెడుతూ అనధికార నిర్మాణాల వైపు రాకుండా చూస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో పెద్ద మొత్తంలో చేతులు మారుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. గెడ్డ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నా, జివిఎంసి ఇచ్చిన ప్లాన్‌ను అతిక్రమించి అదనంగా అంతస్తులు నిర్మిస్తున్నా రెవెన్యూ, జివిఎంసి అధికారులు పట్టించుకోక పోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జివిఎంసి ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను, ప్రభుత్వ గెడ్డ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నేరాలు ఘోరాలు

కత్తితో దాడి.. వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -గోపాలపట్నం : వివాహేతర సంబంధం ఇద్దరి మధ్య వివాదానికి దారి తీసిన ఘటన గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధి గణపతినగర్‌లో చోటు చేసుకుంది. గోపాలపట్నం సిఐ సన్యాసినాయుడు కథనం ప్రకారం... జివిఎంసి 89వ వార్డు పరిధి గణపతినగర్‌లో రైల్వేలో పనిచేస్తున్న ఓ మహిళ నివాసముంటుంది. ఈమెకు అదే సంస్థలో పనిచేస్తున్న గౌరునాయుడుతో వివాహేతర సంబంధం ఉంది. మరో వ్యక్తితో కూడా ఆమె వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. సెప్టెంబర్ 28వ తేదీన ఆమె ఇంటికి ఎప్పటిలాగే రెండో వ్యక్తి వచ్చాడు. తాను కాకుండా ఇంకెవరితోనే ఆమెకు వివాహేతర సంబంధం ఉందని అనుమానంతో రాత్రి సుమారు 10 గంటల వరకు అక్కడే ఉండి తన ఇంటికి వెళ్లిపోతానని చెప్పి బయటకు వచ్చేశాడు. కానీ ఇంటికి వెళ్లకుండా ఆమె ఉంటున్న మేడపైన వేచి ఉన్నాడు. కొంత సేపటి తర్వాత ఆమె ఇంటిలో నుంచి బయటికి వెళ్లి గౌరునాయుడును తీసుకొని స్కూటీ మీద ఇంటికి వచ్చింది. మేడ మీద నుంచి విషయాన్ని గమనించిన మొదటి వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించాడు. దీంతో ముగ్గురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సదరు వ్యక్తి పక్కనే ఉన్న చాకుతో గౌరునాయుడుపై దాడి చేసి గాయపరిచాడు. పక్కనే ఉన్న ఆమెకి స్వల్ప గాయాలయ్యాయి.

విజయనగరానికి చెందిన గౌరునాయుడు రైల్వేలో లోకో పైలట్‌గా పని చేస్తున్నాడు. అపరిచిత వ్యక్తి చాకుతో దాడి చేసి తన దగ్గర ఉన్న సెల్ ఫోను, బంగారు చైను ఇవ్వమని బెదిరించాడని గోపాలపట్నం పోలీస్ స్టేషన్లో గౌరునాయుడు ఫిర్యాదు చేశాడు. దీనిపై గోపాలపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. గౌరు నాయుడు చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి పోలీసులు విచారించారు. ఆ విచారణలో పైన పేర్కొన్న వివాహేతర సంబంధం విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీసులు కేసు నమోదుచేశారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - ఆనందపురం: ఆనందపురం మండలం వెల్లంకి పంచాయతీ పరిధిలోని పిన్నింటి వారి కల్లాలు సమీపం తగరపువలస సర్వీస్ రోడ్డు పక్కన ఒక గుర్తు తెలియని వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చెట్టుకు తాడు కట్టుకుని ఉరేసుకున్న మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెల్లంకి మహిళా పోలీసు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి, ఆనందపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వచ్చి పరిశీలించారు. మృతుని వయసు సుమారు 45 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండి, ఆరెంజ్ రంగు షర్టు, గ్రే ప్యాంట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలియకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. సిఐ చింతా వాసునాయుడు ఆదేశాల మేరకు ఎస్ఐ గంట్యాడ సంతోష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి - ఆనందపురం : సహకార సంఘం అభివృద్ధికి రైతులు, అధికారులు సహకరించాలని సంఘ చైర్మన్ పాండ్రంగి అప్పలరాజు కోరారు. ఆనందపురం శ్రీ వెంకట రంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యాన మంగళవారం మహాజన సభ రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాండ్రంగి అప్పలరాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. సంఘం ద్వారా ఇప్పటివరకు 379 మందికి రూ.2.54 కోట్లు పంట రుణాలు, ఎస్‌టి తదితర విభాగాల్లో 42 మందికి రూ.2.75 కోట్లు, జెఎల్‌జిలో 7 మందికి రూ.10.28 లక్షలు, బంగారం రుణాల రూపంలో 484 మందికి రూ.10.28 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. సంఘంలో షేరు ధనం రూ.46 లక్షలు, డిపాజిట్లు రూ.21 లక్షలుగా ఉన్నాయని, గోల్డ్ లోన్ పరిమితిని గ్రాముకు రూ.7,200కు పెంచినట్లు చెప్పారు. రైతులకు ఎకరాకు రుణ పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధికారులను కోరినట్లు వెల్లడించారు. పంట రుణాలు ఎకరాకు రూ.1 లక్ష వరకు, మహిళా గ్రూపులకు రూ.1 లక్ష నుండి రూ.3 లక్షల వరకు రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు మీసాల రామునాయుడు, యర్ర బంగారునాయుడు, శ్రీనాథ నారాయణరావు, కొట్యాడ రెడ్డిబాబు, మీసాల సత్యనారాయణ, మహంతి శివాజీ, బ్రాంచ్ మేనేజర్ నాగలక్ష్మి, సిఇఒ నారాయణరావు హాజరయ్యారు.

22 నుంచి అన్న ప్రసాద వితరణ

ప్రజాశక్తి -భీమునిపట్నం : సాగర తీరంలోని అయ్యప్ప ధ్యాన మందిరంలో అక్టోబర్ 22 నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు రోజూ మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరుగుతుందని శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం అధ్యక్షులు కొమ్మినేని ఎర్రునాయుడు తెలిపారు. ధ్యాన మందిరంలో మంగళవారం సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన ఎర్రునాయుడు మాట్లాడుతూ, అయ్యప్ప, భవానీ భక్తులు ప్రసాదం స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొకర నరసింగరావు, పిల్లి శ్రీను, కదిరి జగన్నాథం, కె.గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరం ప్రారంభం

ప్రజాశక్తి -భీమునిపట్నం : జిల్లా పరిషత్, మండల పరిషత్, సిఎండిఎఫ్ నిధులు చెరో రూ.20 లక్షలు, హెచ్‌పిసిఎల్ నిధులు రూ.40 లక్షలతో స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో నిర్మించిన మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరాన్ని స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దంతులూరి వెంకటశివసూర్య నారాయణరాజు (వాసురాజు), జెడ్‌పిటిసి గాడు వెంకటప్పడు, ఎఎంసి చైర్మన్ కరిమిన రామస్వామినాయుడు, హెచ్‌పిసిఎల్ ఈడీ ఆర్ రామకృష్ణన్, జోనల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు, ఎంపిడిఒ కెవి.నరసింహారావు, ఇఒపిఆర్‌డి కె.రమేష్‌నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు సరగడ అప్పారావు, నాయకులు చిక్కాల విజయ్‌బాబు, డిఎఎస్.రాజు, అక్కరమాని వెంకటరావు, కొప్పల రమేష్ పాల్గొన్నారు.

గంటస్తంభం ఆధునీకరణకు చర్యలు

అనంతరం గంటస్తంభాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిశీలించారు. గంట స్తంభం ఆధునీకరణకు రూ.30 లక్షలతో అంచనాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అనంతరం బ్యాంకు కాలనీ ఆనందవనంలో సద్గురు శివానంద ఆశ్రమాన్ని, ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్‌వి.సుబ్రహ్మణ్యంతో కలిసి ఆయన సందర్శించారు. ఆశ్రమంలోని మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఎంపిడిఒ కార్యాలయ సమావేశమందిరాన్ని ప్రారంభిస్తున్న గంటా

కొమ్మాది గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం పూర్వవైభవమే లక్ష్యం

ప్రజాశక్తి-మధురవాడ : కొమ్మాది గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషిచేస్తున్నామని సీనియర్ కోచ్, శాప్ డైరెక్టర్ ఎ.రమణారావు తెలిపారు. కొమ్మాది గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియాన్ని శాప్ డైరెక్టర్ల బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్రం నూతనంగా ఏర్పడిన తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రిగా విశాఖపట్నం జిల్లాలో ప్రారంభించిన కొమ్మాది గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం అకాడమీ నేడు శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఈ స్టేడియాన్ని ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వడంతో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అజమాయిషీ లేక శిథిలావస్థకు చేరుకుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని, దీంతో మళ్లీ ఈ స్టేడియానికి పూర్వ వైభవం తీసుకొని రావడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేయడమే లక్ష్యంగా ఏమి అవసరమో పరిశీలించినట్లు తెలిపారు.

శ్రీ కృష్ణా డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల చైర్మన్ నరసింగరావు

ప్రజాశక్తి- తగరపువలస : ఎయు విడుదలచేసిన మొదటి, రెండో ఏడాది సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరించారని స్థానిక శ్రీకృష్ణా డిగ్రీ కళాశాల చైర్మన్ బి.నరసింగరావు మంగళవారం తెలిపారు. ఎస్.జాగృతి, బిఎస్‌సి ఆనర్స్ (కెమిస్ట్రీ)లో 10 పాయింట్లకు గాను 9.31 పాయింట్లతో మొదటి ర్యాంక్, డి.సరస్వతి 9.23 పాయింట్లతో రెండో ర్యాంక్, బి.అనురాధ 9.04 పాయింట్లతో మూడో ర్యాంక్ సాధించారని, బిఎస్‌సి కంప్యూటర్స్‌లో 9.4 పాయింట్లతో జె.ప్రవల్లిక 4వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. బి.కాం కంప్యూటర్స్‌లో ఎం లావణ్య 8.62 పాయింట్లతో ప్రతిభ కనబరిచినట్లు పేర్కొన్నారు. వీరితో పాటు 9 పాయింట్లు సాధించిన వారు 10 మంది, 8 పాయింట్లకుపైగా 50 మంది సాధించి ఎయులో 95 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరిని కళాశాలలో అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జె.సతీష్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జూ పార్కులో రెండు సింహం కూనలు జననం

ప్రజాశక్తి - ఆరిలోవ : ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో రెండు సింహం కూనలు జన్మించాయి. జూ పార్కులో ఇప్పటివరకు రెండు సింహాలే ఉండగా అవి మరో రెండు కూనలకు జన్మనివ్వడం సంతోషంగా ఉందని జూ క్యూరేటర్ జి.మంగమ్మ తెలిపారు. అంతరించి పోతున్న వన్య ప్రాణుల జాబితాలో ఉన్న ఈ సింహాలు జూలో జననాన్ని ఇవ్వడంతో జూ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పిల్లలు, తల్లి వైద్యుల సంరక్షణలో ఆరోగ్యంగా ఉన్నాయని మంగమ్మ తెలిపారు. ఈ పిల్లల పుట్టుక ప్రత్యేకమైన ప్రాముఖ్యతను కలిగి ఉందని, ఇవి ఆసియాటిక్ సింహం జాతికి చెందినవని పేర్కొన్నారు. ఆఫ్రికన్ సింహాలతో పోలిస్తే ఆసియాటిక్ సింహాలు కొద్దిగా చిన్నవిగా ఉంటాయని, వీటి పొట్ట భాగంలో ప్రత్యేకమైన మడత ఉంటుందని, గాంభీర్యమైన రూపం ఉంటుందని వివరించారు.

2 నుంచి జూ పార్కులో వన్యప్రాణి వారోత్సవాలు

ప్రజాశక్తి - ఆరిలోవ : ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాలలో ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు వన్యప్రాణి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు జూ క్యూరేటర్ జి.మంగమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. యుకెన్, డబ్ల్యుసిటిఆర్ఇ, ధాన్ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు, సందర్శకులకు బర్డ్ వాక్, చిత్రలేఖనం, వ్యాసరచన, ఎలక్యూషన్, ఫొటోగ్రఫీ తదితర పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ 7893632900 నెంబరును సంప్రదించాలని సూచించారు.

12 ఏళ్ల లోపు పిల్లలకు ప్రవేశ రుసుం లేదు..

వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు 12 ఏళ్ల లోపు చిన్నారులకు జూ ప్రవేశ రుసుం లేకుండా సందర్శించవచ్చని క్యూరేటర్ జి.మంగమ్మ తెలిపారు.

అదాని సిమెంట్ ఫ్యాక్టరీని ఆపాలి

సిపిఎం ఆధ్వర్యాన పలుచోట్ల పాదయాత్రలు

జివిఎంసి40, 59 వార్డుల పరిధిలో పాదయాత్ర చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- యంత్రాంగం

పెదగంట్యాడ మండలంలో అదాని సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుమతులను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యాన మంగళవారం పలుచోట్ల పాదయాత్ర నిర్వహించారు.

గాజువాక : జివిఎంసి 76వ వార్డు పరిధి రిక్షా కాలనీ, రామచంద్రనగర్, ఎస్‌టి.కాలనీ, స్వతంత్రనగర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు. మాట్లాడుతూ, ఇప్పటికే గంగవరం పోర్టు కాలుష్యం, డంపింగ్ యార్డ్ దుర్వాసనతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతుంటే, పుండు మీద కారం జల్లినట్లుగా అదాని సిమెంట్ ఫ్యాక్టరీ ఇదే ప్రాంతంలో పెట్టడం దుర్మార్గం అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను రద్దు చేయకపోతే ఈ నెల 8వ తేదీన పెదగంట్యాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటామని హెచ్చరించారు. డాక్టర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ సిమెంట్ ఫ్యాక్టరీ వస్తే ఈ ప్రాంతంలో ప్రజల్లో 4 నుండి 5 సంవత్సరాల ఆయుస్సు తగ్గిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. శ్వాసకోస వ్యాధులు పెరిగి ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలందరూ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.రమణ, వెంకటరావు, త్రినాథ్‌స్వామి, సంతోషం, లక్ష్మి, శ్రీదేవి, రాజారావు, జనార్దనరావు ప్రజలు పాల్గొన్నారు.

ములగాడ : జివిఎంసి 40వ వార్డు పరిధి ఎకె అండ్ ఎసి కాలనీలో సిపిఎం ఆధ్వర్యాన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు మాట్లాడుతూ, ఈ సిమెంట్ ఫ్యాక్టరీలో కేవలం 250 మందికి ఉపాధి దొరుకుతుంది కానీ 10 లక్షల మంది ప్రజల ఆనారోగ్యాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జోన్ నాయకులు కె.పెంటారావు మాట్లాడుతూ, ప్రజలను అనారోగ్యాలకు గురిచేసే సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలందరూ పాల్గొని వ్యతిరేకించాలని కోరారు. ఈ పాదయాత్రలో ఎ.సత్యారావు, పివి.భాస్కరరావు, జి.నరేష్, ఎం.కోటి, సురేష్, తాతబుజ్జి, నేలయ్య పాల్గొన్నారు.

59వ వార్డు పరిధి నెహ్రూనగర్, హనుమాన్ నగర్, ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ, శాంతినగర్, గంగానగర్, వాయుపుత్రకాలనీ, ములగాడ హౌసింగ్ కాలనీ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎ.సత్యారావు, లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల గుండె జబ్బులు, కేన్సర్ బారిన ప్రజలు పడతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో దున్న రాజేష్, వై.గంగాధర్, ఎస్‌కె.సుభాని, పి.సురేష్, హేమంత్ కుమార్, ఎం.శ్రీను, ఎం.దుర్గారావు, సిహెచ్.పైడినాయుడు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు న్యాయం చేయండి

ప్రజాశక్తి -గాజువాక : రోడ్ల పక్కన తొలగింపులు చేసిన చిరు వ్యాపారాలకు న్యాయం చేయాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు హాకర్ సంక్షేమ సంఘం నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. హాకర్ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు కసిరెడ్డి సత్యనారాయణ, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి ఎజె.స్టాలిన్ ఆధ్వర్యంలో హాకర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా హాకర్ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, బడ్డీలు, తోపుడు బండ్లు తొలగింపు వల్ల చిరు వ్యాపారులు రోడ్డున పడ్డారని, వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో చిల్లర వర్తకుల సంఘం ప్రతినిధులు పప్పు అప్పారావు, ముత్తా అప్పారావు, మోహన్, ఎన్.దేముడు ఉన్నారు.

గంధం శ్రీనివాసరావుకు మాతృవియోగం

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు తల్లి సరోజిని సోమవారం రాత్రి మృతిచెందారు. మంగళవారం ఉదయం వారి స్వగృహం నుండి అంతిమయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు చింతల పూడి వెంకట రామయ్య, తిప్పల నాగిరెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, పలువురు రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-సీతమ్మధార : అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు సీతమ్మధారలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. 26, 43, 47, 48, 50, 53 వార్డులకు చెందిన బాధితులకు మొత్తం రూ.18,57,619 విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామల దీపిక, సురేష్ బాబు, నజీర్, నాగరాజు, రఘు, గొర్లప్పారావు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి- వేపగుంట : వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యదర్శి పిఎస్.ప్రద్యుమ్న కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ప్రద్యుమ్న దంపతులకు ప్రోటోకాల్ పర్యవేక్షణాధికారి సునీల్, పిఆర్‌ఒ నాయుడు స్వాగతం పలికారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ, పర్యవేక్షణాధికారి కె.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో వేద పండితులు, అర్చకులు, నాదస్వర బృందం వేద మంత్రాల నడుమ స్వాగతం పలికారు. అనంతరం, పిఎస్ ప్రద్యుమ్న దంపతులు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని ఉత్తరాఖండ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలోక్ మెహ్రా, కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి- వేపగుంట : ఓల్డ్ ఐటిఐ జంక్షన్ పెట్రోల్ బంక్ ఎదురుగా విశాఖ జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యాలయాన్ని సంఘం అధ్యక్షులు కోడూరు గణపతి ఆధ్వర్యాన ముఖ్యఅతిథిగా హాజరైన పారిశ్రామికవేత్త డిజెటి.సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ, భవిష్యత్తులో నాయీ బ్రాహ్మణులు చేసే ప్రతి కార్యక్రమంలో ఉంటానని చెప్పారు. సంఘానికి రూ.10 వేలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ముసిడిపల్లి రమణ, నరవ పైడిరాజు, గోవాడ సురేష్ కుమార్, బల్లంకి వెంకట్రావు, చల్లపల్లి రాజారావు వడ్డపూడి పెంటారావు, వడ్డపూడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జనవాణికి పలు అర్జీలు

ప్రజాశక్తి-సీతమ్మధార : సీతంపేటలోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ప్రజలనుంచి అర్జీలను దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్వీకరించారు. తక్షణమే ఫోన్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కొన్నింటిని పరిష్కరించారు. మరికొన్నింటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పోర్టు హాస్పిటల్ వద్ద నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, పోర్టు కార్మికులు

పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ తగదు

ప్రజాశక్తి-సీతమ్మధార : పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ ఆపాలని 365వ రోజు హాస్పటల్ వద్ద మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోర్టు సిఐటియు గౌరవాధ్యక్షులు పద్మనాభరాజు మాట్లాడుతూ, పోరాటం వల్ల గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్‌ను కాపాడుకోగలుగుతున్నామని తెలిపారు. టెండర్‌కు ఎవరూ రాలేదని పేర్కొన్నారు. హాస్పిటల్ అభివృద్ధి కోసం చైర్మన్ కమిటీని వేశారని తెలిపారు. హాస్పిటల్‌ను పోర్టు సొంత నిధులతోనే అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ ప్రయివేటీకరణ అనైతికమని, హాస్పిటల్ అభివృద్ధి కార్మికుల కలుషితోనే సాధ్యమైందని తెలిపారు. సుమారు 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రయివేటుకు అప్పగించడం అనర్థమన్నారు. విశాఖ అభివృద్ధికి ఈ పోర్టు కీలకమని, ఏటా మున్సిపాలిటీకి సగటున రూ.65 కోట్లు పన్నులు కడుతోందని తెలిపారు. పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్స్, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ ప్రయివేటీకరణపై తీసుకున్న నిర్ణయం అన్యాయమని, ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రయివేటీకరణ కొనసాగితే, కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని హెచ్చరించారు.

ఐద్వా నాయకులు సుమిత్ర, రైతు సంఘం నాయకులు నాయనబాబు సంఘీభావం తెలిపి మాట్లాడారు. గోల్డెన్ జూబ్లీ సందర్భంగా హాస్పిటల్‌ను కార్మికులకు గిఫ్ట్‌గా ఇచ్చారని, అటువంటి దాన్ని మళ్లీ వెనక్కి తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో విజయం సాధించడానికి ఈ పోరాటాన్ని కొనసాగించాలని, తమ పూర్తి సహకారం, మద్దతు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.సత్యనారాయణ, జె.సత్యనారాయణ, గణేష్, శంకరరావు, నర్సింగరావు, త్రినాధరావు, బి.జగన్, ఈశ్వరరావు, రాఘవులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ఇద్దరికి జైలు, జరిమానా

ప్రజాశక్తి-విశాఖ లీగల్ : చోరీకి పాల్పడిన ఇద్దరు యువకులకు మూడేళ్ల జైలు శిక్ష, రూ.50 వేలు జరిమానా విధిస్తూ నగరంలోని ప్రథమ శ్రేణి ఒకటవ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పి.ప్రదీప తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించిన పక్షంలో అదనంగా 9 నెలలు సాధారణ శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. అదనపు సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.విమల్‌రాథోడ్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి... ఒడిశా ప్రాంతానికి చెందిన నిందితులు కిలో కార్తీక్ (25), బాదల్ యో (19) 2024 అక్టోబర్ నుంచి 2025 జులై వరకు నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్, ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలోని మూడు ప్రాంతాల్లో ఇంటి ముందుంచిన బైకులను దొంగలించారు. మూడు ప్రాంతాల్లో కేసులను విచారణ జరిపిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితులపై భారతీయ న్యాయ సంహిత 303(2) సెక్షన్ కింద ఒక్కొక్కరికి మూడేళ్ల జైలు, రూ.50 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

దుర్గాదేవి పూజకు హాజరైన పోలీస్ కమిషనర్ దంపతులు

దుర్గాష్టమి పూజలో పోలీస్ కమిషనర్

ప్రజాశక్తి -ములగాడ : మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధి జవహర్ నగర్‌లో ఉన్న బెంగాలీలతో కలిసి విశాఖ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాష్టమి పూజలో విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తన కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు ఉంటే విజయం తప్పక సిద్ధించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని పేర్కొన్నారు.

సింహాచలం దేవస్థానానికి బ్యాటరీ వెహికల్ వితరణ

బ్యాటరీ వెహికల్ తాళాన్ని ఈవోకు అందిస్తున్న జ్ఞాన సుందరం

ప్రజాశక్తి -ములగాడ : సింహాచలంలోని వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి బ్యాటరీ వాహనాన్ని కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ విశాఖపట్నం మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శంకర సుబ్రహ్మణ్యం అందించారు. వికలాంగులు, వృద్ధుల కోసం రూ.8 లక్షలు విలువ చేసే బ్యాటరీ వాహనాన్ని సింహాచలం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తిరుమలేశ్వరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ హెడ్ ఆఫ్ ది మ్యానుఫ్యాక్చరింగ్ ఎం.జ్ఞాన సుందరం, దేవస్థానం ఈవో శంకర సుబ్రహ్మణ్యం, కోరమాండల్ సంస్థ ప్రతినిధులు సిహెచ్. శ్రీనివాసరావు, కె.రంగకుమార్, కెవివివైఎస్.నారాయణ, దేవస్థానం ప్రతినిధులు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బడి ఉంది.. భవనం లేదు..

- చెట్టు కింద రచ్చబండపైనే చదువులు
- వర్షం పడితే అద్దె గదిలో విద్యా బోధన
- గిరిజన బాలల భవిష్యత్ పట్ల తీవ్ర నిర్లక్ష్యం

చెట్టు కింద రచ్చబండపై చదువుకుంటున్న చిన్నారులు

ప్రజాశక్తి-దేవరాపల్లి

ఆ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉంది. కాని పాఠశాల నిర్వహణకు కావాల్సిన భవనం లేదు. చెట్టు నీడే తరగతి గది, రచ్చబండే బెంచీ, ఆకాశమే పైకప్పు. ఎండా, వానలను తట్టుకుని చదువుకోవాల్సిన దుస్థితి. మండలంలోని బోడిగరువులో గిరిజన విద్యార్థులకు దాపురించిన పరిస్థితి ఇది.

చింతలపూడి పంచాయతీ శివారు నేరెళ్లపూడిలో మొదట ఈ పాఠశాల ఉండేది. అక్కడి భవనం శిథిలం కావడంతో పాటు విద్యార్థులు నడిచి వెళ్లడానికి దూరమవుతుందన్న కారణాలతో గత వైసిపి ప్రభుత్వ హయాంలో పాఠశాలను బోడిగరువుకు మార్చారు. ప్రస్తుతం ఇక్కడ 31 మంది విద్యార్థులు చదువుతుండగా, ఇద్దరు ఉపాధ్యాయులు విద్యా బోధన సాగిస్తున్నారు.

రచ్చబండపైనే చదువులు

పాఠశాలకు భవనం లేకపోవడంతో పక్కనే చిన్న గదిని అద్దెకు తీసుకొని నిర్వహిస్తున్నారు. సాధారణ రోజుల్లో గ్రామంలోని చెట్టు కింద రచ్చబండపై విద్యా బోధన సాగుతుంది. వర్షం పడితే ఆ చిన్న గదిలోనే పిల్లందరికీ క్లాస్‌లు నిర్వహిస్తున్నారు. భవనం లేకపోవడంతో మౌలిక సదుపాయాలేవీ కూడా లేవు. తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, క్రీడా వసతులు ఇలా ఎటువంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పాఠశాలకు భవనం, కనీస సౌకర్యాలు లేకపోవడంతో చదువుకొనే వాతావరణం పూర్తిగా లేదు.

తల్లిదండ్రుల వేదన

తమ పిల్లల చదువు కోసం పాఠశాలకు పంపిస్తున్నాం కానీ క్లాస్‌రూమ్‌లు లేకపోవడం వల్ల రోజూ ఇబ్బందులు పడుతున్నారు. వాన పడినా సమస్యే, ఎండ కాసినా కష్టమే. గిరిజన బాలల పట్ల ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల విద్యను నిర్లక్ష్యం చేయడం గిరిజనుల భవిష్యత్తు చీకటిలో ముంచడమే అవుతుందని వారు వాపోతున్నారు.

నిధులు మంజూరైనా నిర్మాణం కాని భవనం

గత వైసిపి ప్రభుత్వం కాలంలో గ్రామానికి చెందిన దాతలు గుమ్మడపు దేవి, దేముడుబాబు దంపతులు 9 సెంట్లు స్థలం పాఠశాల కోసం ఇచ్చారు. 2023 డిసెంబర్‌లో అప్పటి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. నాడు-నేడు పథకం కింద రూ.28 లక్షలు కూడా మంజూరు చేశారు. అయితే పనులు మొదలు కాకముందే ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోయాయి. కొత్తగా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ పనులు మూలనపడ్డాయి. ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా నేటికీ భవన నిర్మాణంపై ఎలాంటి కదలిక లేదు. గొయ్యిలు తవ్విన దగ్గరే పనులు ఆగిపోయాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి త్వరితగతిన భవన నిర్మాణం చేసి అందుబాటులోకి తీసుకొస్తే పిల్లలకు కొంత ఊరట కలుగుతుందని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉపాధ్యాయులకు తప్పని కష్టాలు

ఈ గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ఉపాధ్యాయులు పాఠశాలకు రావాలంటే అష్ట కష్టాలు పడాల్సి వస్తోంది. వర్షం పడితే బురదలో నాలుగు కిలోమీటర్ల మేరకు నడుచుకుంటూ రావాల్సిన దుస్థితి నెలకొంది.

అద్దెకు తీసుకున్న ఇరుకు గదిలో పాఠశాలను నిర్వహిస్తున్న దృశ్యం

సరైన రోడ్డు సౌకర్యం లేక చేతులతో క్యారేజీ, చెప్పులు పట్టుకొని నడుచుకుంటూ వస్తున్న టీచర్

సెంట్రల్ లైటింగ్‌తో వెలిగిపోతున్న తుమ్మపాల రోడ్డు

ఎట్టకేలకు సెంట్రల్ లైటింగ్ వెలుగులు

ప్రజాశక్తి-అనకాపల్లి : కొంతకాలంగా అనకాపల్లి నుంచి చోడవరం వెళ్లే రోడ్లో గుండాల వీధి జంక్షన్ నుంచి తుమ్మపాల వరకు సెంట్రల్ లైటింగ్ మరమ్మతులకు గురయ్యాయి. దీంతో ఈ రోడ్లో చీకటి పడిందంటే ప్రయాణం చేసేందుకు వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడేవారు. ఎట్టకేలకు తుమ్మపాల పంచాయతీ ఈవో ఈశ్వరరావు ఏపీ ఈపీడీసీఎల్ సిబ్బందితో మాట్లాడి మంగళవారం రాత్రికి సెంట్రల్ లైటింగ్ మరమ్మతులు పూర్తి చేయించారు. దీంతో విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నాయి. సెంట్రల్ లైటింగ్ వేయడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అప్పారావుకు సాలువ కప్పి శుభాకాంక్షలు తెలుపుతున్న అదీప్‌రాజ్

ఘనంగా పల్లా అప్పారావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని పెదముషిడివాడ గ్రామంలో సర్పంచ్ పల్లా నాగమణి కుమారుడు, వైసిపి నాయకులు పల్లా అప్పారావు జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరై అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి, శాలువా కప్పి పల్లా అప్పారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బండారు శ్రవణ్, నందవరపు శ్రీను, కలవలపల్లి సత్యనారాయణ, పల్లా వెంకనాయుడు, పల్లా పెద్దబ్బాయి, బార్ల వెంకనాయుడు, ఈసారపు రమణ, పల్లా రామునాయుడు, అరుణ్, పల్లా శేఖర్, దల్లిబోయిన అప్పలరాజు, దల్లిబోయిన పైడిరాజు, నారపిని శ్రీనివాసరావు, కోనేటి సూర్యనారాయణ, ఉరుకుటి సింహాచలం, పిల్లా బుజ్జి, బల్లిరెడ్డి కృష్ణ, బల్లిరెడ్డి సంతోష్, జన్నారపు ప్రవీణ్, రావడ సంతోష్, పైడివాడ సర్పంచ్ వడ్డాది అప్పలరాజు, 97వ వార్డు అధ్యక్షులు మెంతి మహేష్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని రావాడ పంచాయితీ పరిధి మోటూరువానిపాలెం గ్రామంలో దాలిబోయిన నాయుడు ఇంటి నుండి రైతు భరోసా కేంద్రం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు మంగళవారం ప్రారంభించారు. వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు చొరవతో ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి మండల పరిషత్తు నిధులు మంజూరు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ మేరకు ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మికి, వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు కోన రామారావు, మాజీ ఎంపీటీసీ కావలి రాజు, వార్డ్ మెంబర్ మొల్లి వెంకట రావు, కావలి వాసు, కేవి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులకు పూజ చేస్తున్న వైస్ ఎంపిపి, సర్పంచ్

మునగపాక పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-మునగపాక : మండల కేంద్రం మునగపాక పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ముందుగా సంఘ సీఈవో పెంటకోట మహేష్ వార్షిక నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం జరిగిన సభలో జడ్పిటిసి సభ్యులు, సంఘ పూర్వ అధ్యక్షులు పెంటకోట స్వామి సత్యనారాయణ మాట్లాడుతూ పిఎసిఎస్‌లో గతంలో లేని విధంగా ఈ సంవత్సర కాలంలో రైతులకు యూరియా పంపిణీ పూర్తిస్థాయిలో జరగలేకపోవడం బాధాకరమన్నారు. అధ్యక్షులు విల్లూరి నూక నరసింహారావు మాట్లాడుతూ సంఘంలో ఉన్న సమస్యలను పరిష్కరించి మరింత లాభాల బాటలో నడిపేందుకు నూతన కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు ముల్లి అప్పలరాజు, పాలిపిని రామారావు, పూర్వ అధ్యక్షులు దాడి ముసలి నాయుడు, కోనపల్లి రామ్మోహన్రావు, టెక్కలి కొండలరావు, పూర్వ కార్యదర్శి సూరిశెట్టి రాము, నాగులపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు ఎల్లపు వెంకట భాస్కరరావు, జనసేన మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం, పిఎసిఎస్ సిబ్బంది కాండ్రేగుల కోమలి గంగాభవాని, దాడి రామచంద్రరావు, ఏవీకే సూరిబాబు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పిఎసిఎస్ అధ్యక్షులు నరసింహారావు

పాడి రైతులకు దాణా గిన్నెల పంపిణీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని బోయిలు కింతాడ గ్రామంలో విశాఖ డెయిరీ పాల ఉత్పత్తిదారులకు డెయిరీ నుంచి ఉచితంగా మంజూరు చేసిన దాణా గిన్నెలను మంగళవారం పంపిణీ చేశారు. సంఘ అధ్యక్షులు దాసరి వెంకటరమణ అధ్యక్షతన విశాఖ డెయిరీ డైరెక్టర్ సుందరపు గంగాధర్ చేతుల మీదుగా పాడి రైతులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖ డెయిరీ పాడి రైతులకు అందిస్తున్న ఉచిత వైద్యం, పాడి రైతుల పిల్లలకు ఉచిత విద్య, పశు బీమా పథకం, రైతులకు ప్రమాద బీమా వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూరె బాబురావు, టిడిపి నాయకులు కోమరా బాబురావు, అన్నం రామునాయుడు, అన్నం సాంబమూర్తి, సంఘ డైరెక్టర్లు, పాడి రైతులు పాల్గొన్నారు.

దాణా గిన్నెలు అందజేస్తున్న గంగాధర్ తదితరులు

వీధి కుక్కల స్వైర విహారం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లి వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ, ప్రజలను హడాలెత్తిస్తున్నాయి. గుంపులుగా తిరుగుతున్న శునకాలు ఎప్పుడెప్పుడు దాడి చేస్తాయోనన్న భయం స్థానికులను వెంటాడుతుంది. ఇప్పటికే పలువురు పెద్దలు, చిన్నారులు కుక్కల దాడికి గురై గాయపడిన సందర్భాలు ఉన్నాయి. మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లోనూ వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఏ గ్రామంలో చూసిన గుంపులు గుంపులుగా కుక్కలు అధికం కావడంతో గ్రామాల్లో ప్రజలు భయాందోళనతో గ్రామంలో తిరగటానికి భయపడుతున్నారు వీధి కుక్కలను నియంత్రించాలని అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. ఇప్పుడైనా పంచాయతీరాజ్ శాఖ అధికారులు వీధి కుక్కలను అరికట్టి ప్రజలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

దేవరాపల్లి కూడలిలో గుమిగూడిన వీధి కుక్కలు

జిఎస్‌టి కర పత్రాలు చూపుతున్న ఎమ్మెల్యే బండారు

జిఎస్‌టి తగ్గింపుపై విస్తృత ప్రచారం చేయాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' ప్రచారాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సూచించారు. సోమవారం రైవాడ జలాశయం అతిథిగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణలతో వచ్చిన పన్ను తగ్గింపుల ప్రయోజనాలను ప్రజలకు చేరవేసేలా కూటమి నాయకులు కృషి చేయాలన్నారు. అక్టోబర్ 19వ తేదీ వరకు విస్తృత ప్రచారం చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయ చైర్మన్ పోతల పాత్రునాయుడు, దేవరాపల్లి సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మండల టీడీపీ అధ్యక్షుడు పెద్దాడ వెంకట రమణ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షుడు పూడి సత్యారావు, శరకాన సూర్యనారాయణ, గుల్లిపల్లి మురళి, కెఎం.పాలెం మాజీ సర్పంచ్ గంధం జగన్, అల్లు శ్రీనివాసరావు, అల్లు అబద్దం, దివి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగునికి సరుకులు అందజేస్తున్న డీలర్

వికలాంగునికి రేషన్ సరుకులు అందజేత

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని రాజాం రేషన్ డీలర్ ప్రభుత్వం ఆదేశాలను పాటించకుండా వికలాంగులకు రేషన్ సరుకులు ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయలేదని గ్రామానికి చెందిన వికలాంగుడు నడిపిల్లి సన్యాసినాయుడు మండల తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో డీలర్ అప్రమత్తమయ్యాడు. సన్యాసినాయుడు తహశీల్దారు చేసిన ఫిర్యాదు విషయం మంగళవారం పత్రికల్లో వార్తలు రావడంతో వెంటనే రాజాం గ్రామంలో వికలాంగుడు సన్యాసినాయుడు ఇంటికి వెళ్లి డీలర్ సరుకులు అందజేశారు.

మత్స్యకారుల ధర్నాకు వైసిపి నేతల సంఘీభావం

ప్రజాశక్తి-పాయకరావుపేట : నక్కపల్లి మండలం, రాజయ్యపేటలో బల్క్ డ్రగ్స్ వద్దని మత్స్య కారులు చేపట్టిన మహా శాంతియుత ధర్నాలో మాజీ ఎమ్మెల్యే, వైసిపి పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు పాల్గొని వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు శీరం నరసింహ మూర్తి, గెడ్డమూరి శ్రీనివాసరావు, ధనిశెట్టి బాబురావు, దగ్గుపల్లి సాయిబాబా, సూరకాసుల గోవింద్, సర్పంచులు కోడా కోటేశ్వరరావు, పన్నీరు పాపారావు, యజ్జల సత్యనారాయణ, పార్టీనాయకులు, మత్స్యకారులు, మహిళలు పాల్గొన్నారు.

సంఘీభావం తెలియజేస్తున్న వైసిపి నాయకులు

కోదండ రామాపురానికి దిక్కెవరు..?

అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న కోదండ రామాపురం

- సమస్యలతో మగ్గిపోతున్న జనాలు
- కనీస సౌకర్యాలు లేక అవస్థలు
- బడీ గుడి అన్నీ కొరతే..

ప్రజాశక్తి-కోటవురట్ల : ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు ఎందరు మారినా కోదండరామాపురం దుస్థితి ఎక్కడ వేసిన గొంగళి అన్న చందాన ఉందని స్థానికులు వాపోతున్నారు. బడి,గుడి, రోడ్డు ఇలా ఎటువంటి సౌకర్యాలు లేని పరిస్థితుల్లో సమస్యలతో మగ్గిపోతున్నారు. ఓట్లు దండుకునేందుకు తప్ప, తర్వాత తమ గ్రామ దుస్థితిని పట్టించుకునే దిక్కులేదని స్థానికులు వాపోతున్నారు.

మండలంలో అతిపెద్ద పంచాయతీల్లో నాలుగో స్థానంలో ఉన్న కొడవటిపూడికి ఉన్న ఏకైక శివారు గ్రామం కోదండ రామపురం. తమ గ్రామానికి కోదండ రాముడని పేరు పెట్టుకోవడంతో ఆ దేవుడే పట్టించుకుంటాడులే అని అనుకున్నారేమోగానీ, అధికారులు, నేతలెవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో సుమారు 40 కుటుంబాలకు చెందిన దాదాపు 160 మంది నివసిస్తున్నారు. రిజర్వ్ ఫారెస్ట్‌ను ఆనుకుని ఉండడంతో అటవీఫలసాయంపైనే వీరంతా జీవనం సాగిస్తున్నారు. గ్రామం ఆవిర్భావం నుంచి నేటివరకు అక్కడికి వెళ్లాలంటే రెండుకిలోమీటర్లు దూరం కాలినడకే శరణ్యం.గతంలో రోడ్డు నిర్మాణానికి రూ.కోటి నిధులు కేటాయించినా,

గ్రామంలో అధ్వానంగా ఉన్న తాగునీటి పంపు

సకాలంలో బిల్లులు చెల్లించక పోవడంతో కేవలం రూ.19లక్షల విలువైన పనులు చేపట్టిన సంబంధిత కాంట్రాక్టర్ అర్థాంతరంగా వదిలేశాడు. తర్వాత పట్టించుకునే దిక్కు లేకపోవడంతో ప్రస్తుతం ఈ గ్రామరోడ్డు కాలినడకన వెళ్లేందుకు కూడా వీలులేనంత అధ్వానంగా తయారైంది.

అన్ని పూరి, తాటాకు పాకలే..

గ్రామంలో ఎపుడో కాంగ్రెస్ హయాంలో నిర్మించిన కొన్ని పెంకుటిళ్లు తప్ప, అన్నీ తాటాకులు, పూరితో నిర్మించిన పాకలే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నెన్ని గృహనిర్మాణ పథకాలు చేపట్టినాఆ, అవి ఈ గ్రామం దరికి కూడా చేరలేదని చెప్పకనే తెలుస్తోంది. ఇక గ్రామంలో పాఠశాల లేకపోవడం, అంగన్వాడీ ఉన్నా దాని సొంత భవనం అసంపూర్తిగా నిలిచిపోవడంతో గ్రామంలో శాశ్వత భవనం చూద్దామన్నా కానరాని స్థితి. అంగన్వాడీలో అద్దెపాకలో నిర్వహిస్తుండగా, గ్రామంలోని చిన్నారులు సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొడవటిపూడి పాఠశాలకు రోజూ అటూఇటూ రెండేసి కిలోమీటర్లు కొండమార్గంలో కాలినడక వెళ్లక తప్పని పరిస్థితి. గ్రామానికి తాగునీటి సౌకర్యం అంతంతమాత్రమే. బోరు పాయింట్ ఏర్పాటుచేసి, నీటిని పంపింగ్ చేస్తున్నారు. గ్రామంలో నాలుగైదు రోడ్లు ఉన్నా, అన్నీ మట్టిరోడ్డులే, కనీసం కంకర అయినా వేసిన పాపాన పోలేదు. ఇక సిసి రోడ్లు, కాలువలు అంటే ఏమిటో ఇక్కడి గ్రామస్తులకు తెలియని పరిస్థితి. ఎపుడో ఎన్నికలప్పుడు ఓట్లు అడిగేందుకు తప్ప, నాయకులెవరూ తమ గ్రామానికి రారని,వచ్చినా సమస్యలను పట్టించుకోరని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. కనీసం అధికారులైనా స్పందించి తమ గ్రామానికి రహదారి, పాఠశాల, రక్షితతాగునీరు, ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వేడుకుంటున్నారు.

ఓట్లు కోసమే వస్తారు..

ఏళ్ల తరబడి రోడ్లు, ఇతర సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నాం, ఎన్నికలప్పుడు ఓట్లు అడిగేందుకు తప్ప, నేతలెవరూ సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదు. హామీలే తప్ప, గ్రామానికి చేసిందేమీ లేదు.

- కిర్లం మహాలక్ష్మి, గ్రామస్తురాలు

కనీస సౌకర్యాల్లేవు...

గ్రామానికి రహదారి, అంగన్వాడీ భవన నిర్మాణాలను అర్థాంతరంగా వదిలేశారు. రోడ్డు సౌకర్యం లేక పక్కా ఇళ్లు నిర్మించుకోలేక పోతున్నాం. బడి లేకపోవడంతో రెండు కిలోమీటర్ల దూరాన ఉన్న కొడవటిపూడి వెళ్లేందుకు పిల్లలు అవస్థలు పడుతున్నారు.

- గోన నూకాలమ్మ, గ్రామస్తురాలు

అసంపూర్తిగా వెల్‌నెస్ సెంటర్ నిర్మాణం

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని గోర్లివానిపాలెం గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన వెల్నెస్ సెంటర్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. 2020లో వెల్‌నెస్ సెంటర్ నిర్మాణానికి రూ.8.75 లక్షల బడ్జెట్ కేటాయించారు. కాని నిర్మాణ పనులు అర్థాంతరంగా ఆగిపోయింది. గోర్లివానిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో కొత్తగోర్లివానిపాలెం, చింతలగోర్లివానిపాలెం, పాతగోర్లివానిపాలెం, దిబ్బలగోర్లివానిపాలెం, గోర్లివానిపాలెం కాలనీ, ఫోర్టీకో, బసవతారక రామ్‌నగర్, టిట్కో ఇండ్లు, గౌతు లచ్చన్న నగర్, ఫార్మాసిటీ కాలనీ వంటి పదికి పైగా రెసిడెన్షియల్ ప్రాంతాలు ఉన్నాయి. వేలాది మందికి నివాసస్థలంగా ఉన్న ఈ గ్రామాలు ప్రాథమిక వైద్య సేవలకు నోచుకోవడం లేదు. ఇన్ని కాలనీలు ఉండి ఈ ప్రాంతంలో ఎవరైనా జబ్బుపడినా, జ్వరం వచ్చినా 10 కిలోమీటర్లు దూరంలో ఉన్న వాడచీపురుపల్లి పీహెచ్సీకి పరుగులు పెట్టాల్సి వస్తోంది.

గత వైసిపి ప్రభుత్వం ఈ గ్రామాలకు వైద్యం దగ్గర చేసే ఉద్దేశంతో గోర్లివానిపాలెంలో వెల్‌నెస్ సెంటర్ నిర్మాణానికి 2020 జులై 18న భూమిపూజ చేశారు. పిల్లర్స్, స్లాబ్ వేసి గోడలు కట్టారు. తరువాత నిర్మాణ పనులు నిలిచిపోయాయి. దీనిపై అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదని గ్రామస్తులు అంటున్నారు. దీని నిర్మాణ విషయాన్ని ప్రజా ప్రతినిధులు సైతం పట్టించుకోలేదు. ఈ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వృద్ధులు, గర్భిణులు, చిన్న పిల్లలకు వైద్య సేవలు అందించాలంటే వెంటనే దీని నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం, ఆరోగ్య శాఖ, ఎంపీడీవో, జిల్లా కలెక్టర్ స్పందించి దీని నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అసంపూర్తిగా వదిలేసిన వెల్‌నెస్ సెంటర్ ఇదే...

కబ్జాకు గురైన పంచాయతీ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి

ప్రజాశక్తి-పాయకరావుపేట : పట్టణంలోని సర్వే నెంబరు 132/2బి లో కబ్జాకు గురైన పంచాయతీ స్థలాన్ని తక్షణమే సర్వే చేయించి స్వాధీనం చేసుకోవాలని పాయకరావుపేట ఇందిర కాలనీకి చెందిన ఇంజరపు నరసింహమూర్తి జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. పట్టణంలో పంచాయతీ రాజ్ గెస్ట్‌హౌస్ ఎదురుగా మెయిన్ రోడ్డుని అనుకొని ఉన్న సర్వే నెంబర్ 132/2బి గల స్థలం పెదిరెడ్డి సూర్యాకాంతం భర్త సన్యాసిరావు 1985లో లే అవుట్ వేసిన సమయంలో అందులో 520 గజాలు గ్రామ పంచాయితీకి కేటాయించారని పేర్కొన్నారు. ఈ స్థలం 1985 మార్చి 20న గ్రామ పంచాయితీ సెక్రటరీ ప్లాన్ అప్రూవల్ ఇచ్చారని తెలిపారు. ఈ ప్లాన్ అప్రూఫల్‌ను మార్చి ప్లాటులను తికమక చేసి కబ్జాదారులు పంచాయితీ స్థలాన్ని కూడా సగానికి పైగా కబ్జా చేశారని పేర్కొన్నారు ఈ 520 గజాల స్థలం సుమారు రూ.5 కోట్లు విలువ చేస్తుందని, దీనిపై సర్వే చేసి పంచాయితీ స్థలం 520 గజాలను స్థలాన్ని స్వాధీనం చేసుకొని, ఆక్రమణదారులపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

3 నెలలుగా తహశీల్దారు లేక ఇబ్బందులు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో మూడు నెలలుగా తహశీల్దార్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ నాయకులు వైఎన్.భద్రం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇన్చార్జి తహశీల్దార్‌గా వ్యవహరిస్తున్న డిప్యూటీ తహసిల్దార్ నిత్యం హైకోర్టు పనిమీద ఎక్కువ రోజులు విజయవాడలోనే మకాం వేస్తున్నారని, దీంతో అనకాపల్లి మండల కార్యాలయంలో పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని తెలిపారు. సర్టిఫికెట్లకు వచ్చిన విద్యార్థులు, రెవెన్యూ సమస్యల పైన వచ్చిన బాధితులు ఇక్కడ అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పర్మినెంట్ తహసీల్దార్‌ను నియమించి మండల కార్యాలయంలోని పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రాళ్ల క్వారీ రద్దు చేయాలని ఆందోళన

ఆందోళన చేస్తున్న జి.కోడూరు దళిత రైతులు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : మాకవరపాలెం మండలం జి. కోడూరులో రాళ్లక్వారీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామ దళిత రైతులు మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాము 63 రోజులుగా రిలే దీక్షలు చేపట్టినా అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. శాంతియుతంగా పోరాడుతున్న తమను అన్యాయంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాళ్ల క్వారీని పూర్తిగా రద్దు చేసి, తమ భూములకు రక్షణ కల్పించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు. రాళ్ల క్వారీకి అనుమతులు ఇవ్వడంతో దళిత రైతుల భూములకు నష్టం వాటిలి, వారి జీవనాధారం కోల్పోయే పరిస్థితి ఉందని, పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే క్వారీని రద్దు చేసి, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అధికారులను కోరారు. నిరసనలో ఎబిబిఎస్‌పి నాయకుడు బొట్టా నాగరాజు, సిపిఎం నాయకుడు ఈరెల్లి చిరంజీవి, సిపిఐ (ఎంఎల్) నాయకుడు జనార్థన్, రైతులు అప్పారావు, పెంటయ్య , నాగభూషణం పాల్గొన్నారు.

ఒకేషనల్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్

ఇంటర్న్‌షిప్‌లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి -కొత్తకోట :రావికమతం మండలంలోని కొత్తకోట పిఎస్ఆర్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ఒకేషల్ కోర్సులో భాగంగా మంగళవారం ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, రిటైల్ మార్కెటింగ్ విభాగాల్లో ఇంటర్న్‌షిప్ శిక్షణ అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఒకేషనల్ ట్రైనర్ వి విజయకుమారి మాట్లాడుతూ పాఠశాల హెచ్ఎం జోషఫ్‌రాజ్ కుమార్ సూచనలు మేరకు 10 రోజుల పాటు కొత్తకోట పరిసరాలలోని మొబైల్, ఎలక్ట్రికల్, మెకానికల్, బట్టల దుకాణాలకు విద్యార్థులను తీసుకెళ్లి ఆయా విభాగాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఒకేషల్ కోర్స్ నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు త్వరగా వస్తాయని వివరించారు. పూడి అర్జున్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దుకాణాలలో వ్యాపార విక్రయాలపై వివరించారు.

పలు ప్రాంతాల్లో వర్షం

ప్రజాశక్తి - గొలుగొండ : మండలంలో వివిధ ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం మోస్తారు వర్షం కురిసింది. ఎఎల్. పురం, చోద్యం, లింగంపేట, అమ్మపేట, గొలుగొండ తదితర ప్రాంతాల్లో కురిసిన్న వర్షంతో ప్రజలు ఇబ్బందులకు పడ్డారు. చాలా ప్రాంతాల్లో రహదారులపై వర్షపు నీరు పారడంతో పాటు రోడ్లు బురదమయంగా మారాయి.

మత్స్యకారులకు భద్రతపై అవగాహన

ప్రజాశక్తి -విశాఖ కలెక్టరేట్ : మత్స్యకారులకు భద్రత, ముందు జాగ్రత్తలు, స్మగ్లింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్‌క్రైమ్ అంశాలపై ఫిషింగ్ హార్బర్‌లో మంగళవారం ఇండియన్ కోస్ట్‌గార్డ్ వారితో అవగాహన నిర్వహించారు. ఇండియన్ కోస్ట్‌గార్డ్ టోల్‌ఫ్రీ నెంబర్ 1554 ప్రాముఖ్యతను తెలిపారు. కార్యక్రమంలో కోస్ట్ గార్డ్, టూరిజం అధికారులు, స్థానిక ప్రజలు, కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అధ్వాన రోడ్డుతో రాకపోకలకు అవస్థలు

- కనీస మరమ్మతులైనా చేపట్టని ఆర్‌అండ్‌బి
- వాహనదారుల కష్టాలు పట్టని అధికారులు

ప్రజాశక్తి -మాడుగుల : బుచ్చయ్యపేట మండలం వడ్డాది జంక్షన్ నుంచి మాడుగుల మండలం తాటిపర్తి వరకు ఆర్‌అండ్‌బి రహదారి దారుణంగా ఉంది. నిండా భారీ గోతులతో, అనేక చోట్ల రోడ్డు పూర్తిగా రూపుకోల్పోయి ప్రమాదకరంగా తయారైంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ఘాట్‌రోడ్డు నుంచి సాగరం మధ్యలో రోడ్డులో మరీ అధ్వానంగా ఉంది. ఈ గోతుల్లో భారీ వాహనాలు సైతం దిగినా, వాటి బాడీలు రోడ్డును అంటుకునేంత పెద్దవిగా గోతులు ఉండడంతో ఎప్పటికప్పుడు అనేక వాహనాలు మరమ్మతులు గురి నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. అంతేకాక వర్షాలు కురిస్తే, నీటితో గోతులు నిండిపోవడంతో ఎక్కడ ఎంతలోతు గొయ్యి ఉందో కనిపెట్టలేని స్థితితో వాహనచోదకులు మరింత ఇబ్బందులకు గురౌతున్నారు. తాజాగా మంగళవారం కర్రల లోడుతో వస్తున్న వ్యాను, రోడ్డుపై ఉన్న భారీ గోతుల్లో దిగి దాని బాడీ నేలనంటి ఆగిపోయి ముందుకు కదలనని మొరాయించడంతో ఈ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు నిలిచిపోయాయి. రోడ్డు గోతుల్లో కూరుకుపోయిన వాహనాన్ని జెసిబితో తీస్తేనేగానీ బయటకు రాకపోవడంతో అంతరవకు వాహనారులు అవస్థలు పడ్డారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి, తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, తర్వాత శాశ్వత ప్రాతిపదికన పునర్నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

వడ్డాది, తాటిపర్తి రోడ్డులో దిగబడిన కర్రల వ్యాన్

ప్రణాళికాయుతంగా సొసైటీ అభివృద్ధి

ప్రజాశక్తి - రావికమతం: ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టి, మేడివాడ పిఎసిఎస్‌ను అభివృద్ధిబాటలో నడిపిస్తానని సొసైటీ చైర్మన్ గూటాల చిన్న అన్నారు. మంగళవారం సొసైటీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మాట్లాడుతూ సొసైటీ పరిధిలో 2,771 మంది సభ్యులుండగా, రూ.8.47కోట్ల ఆర్థికలావాదేవీలు జరుగుతున్నాయన్నారు. రూ. కోటి వరకు మొండి బకాయిలుండగా, వాటి రికవరీకి ప్రత్యేక ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు. సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత 60మందిని నూతన సభ్యులుగా చేర్చడంతోపాటు, రూ. 30 లక్షల రుణాలు రైతులకు అందించామన్నారు. సభ్యరైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రుణాలను అందిస్తామని, సక్రమంగా వాటిని తిరిగి చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. గత పాలకవర్గం నిర్లక్ష్యం కారణంగా సొసైటీ అభివృద్ధిలో కుంటుపడిందని, సభ్యరైతులు, పాలకవర్గ సభ్యుల సహకారంతో తిరిగి గాడీలో పెడతామన్నారు. కార్యక్రమంలో కోపరేటివ్ సెక్రెటరీ జి. శ్రీనివాసరావు, డైరెక్టర్ నక్క వెంకటరావు, మేడివాడ సర్పంచ్ వజ్రపు శివ, టిడిపి పూర్వ అధ్యక్షుడు రాజనకొండ నాయుడు, మాజీ కోఆపరేటివ్ అధ్యక్షుడు శేషు, మాజీ ఎంపిటిసిలు రాంబాబు, బుజ్జి పాల్గొన్నారు.

గొలుగొండలో మాట్లాడుతున్న చైర్మన్ సత్యనారాయణ

సహకార రుణాలపై అవగాహన

గొలుగొండ : మండలంలోని చీడిగుమ్మల పిఎసిఎస్ మహాజనసభ సర్వసభ్య సమావేశం చైర్మన్ భీమిరెడ్డి సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ రుణాలపై అవగాహన కల్పించారు. రైతులు పంట రుణవాయిదాలను సకాలంలో చెల్లించి ఆర్థిక ప్రయోజనం పొందడంతో పాటు సొసైటీ పురోభివృద్ధికి సహకరించాన్నారు.. రైతుల శ్రేయస్సు కోసం సొసైటీలు పని చేస్తాయన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, ఎల్లవరం సర్పంచ్ రాంబాబు, సొసైటీ సెక్రెటరీ భీమిరెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు భీమిరెడ్డి రాంబాబుపాల్గొన్నారు.

బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు చేయొద్దు

17వ రోజుకు మత్స్యకారుల రిలే దీక్షలు

ఆందోళన కొనసాగిస్తున్న మత్స్యకారులు

ప్రజాశక్తి - నక్కపల్లి :మత్స్యకారుల జీవన విధానాన్ని, ఈ ప్రాంత ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని బల్క్ డ్రగ్‌పార్కు ఏర్పాటును నిలుపుదల చేయాలని పాయకరావుపేట నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత రిలే దీక్షలు మంగళవారం 17వ రోజుకు చేరుకున్నారు. దీక్షాశిబిరాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, నక్కపల్లి, పాయకరావుపేట మండలాల వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు సంఘీభావం తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంబాల జోగులు మాట్లాడుతూ మినీ కోనసీమగా ఉన్న నక్కపల్లిప్రాంతంలో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు వద్దన్నారు. ఇప్పటికే తీర ప్రాంతాల్లో రసాయన పరిశ్రమలు ఏర్పాటుతో మత్స్య సంపద నశించి, మత్స్యకారులకు ఉపాధి భారమైందన్నారు. సముద్రంలో చేపల వేటతో జీవనం సాగిస్తున్న మత్స్యకారుల ఉపాధిని దూరం చేయొద్దన్నారు. రెక్కాడితే గాని డొక్క నిండని మత్స్యకారులు 17 రోజులుగా పనులు మానేసుకుని, బల్క్ డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా తమ నిరనన వ్యక్తం చేసూ_ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. మత్స్యకారుల ఆందోళనకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు గోసుల కాసులమ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు, వైసిపి నాయకులు వీసం రామకృష్ణ, చిక్కాల రామారావు, శీరం నరసింహమూర్తి, దనిశెట్టి బాబూరావు, దగ్గుబిల్లి సాయిబాబా, చోడిపిల్లి శ్రీనివాసరావు, సురకాసుల గోవింద్, కోటేశ్వరరావు, పాపారావు, సత్యనారాయణ, బచ్చుల రాజు, పల్లా చిన్నబ్బాయి, గోవింద్, బాబూరావు, మత్స్యకార నాయకులు ఎరిపిల్లి నాగేశ్వరరావు, పిక్కి తాతీలు పాల్గొన్నారు.

బ్యాంకు పథకాలపై అవగాహన

బీమా పరిహారం అందజేస్తున్న బిఎం నారాయణ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : బ్యాంకు పథకాలపై అవగాహన కలిగి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని స్థానికయూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్ నారాయణ అన్నారు. మంగళవారం మండలంలో ఎరకన్నపాలెంలో ప్రమాదవశాత్తు మరణించిన రూపే ఎటిఎం కార్డు లబ్ధిదారులు రుత్తల గోవింద్ పేరిట మంజూరైన బీమా పరిహారం రూ.2లక్షల చెక్కును నామినీకి అందజేశారు.
ఈసందర్భంగా. కౌన్సిలర్లు జి.పావని, ఎల్.అప్పలనాయుడు, కె. భవాని బ్యాంకింగ్ పథకాలు, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటిసామాజిక భద్రతా పథకాలు, డిజిటల్ బ్యాంకింగ్, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. బ్యాంకులో ఖాతాదారుడై, రూపే ఎటిఎం కార్డు పొందడం ద్వారా ప్రమాదవశాత్తు మరణానంతరం రుత్తల గోవింద్ కుటుంబానికి ఆర్థికబాసటగా నిలుస్తుందని వివరించారు.ఎస్ఎస్‌టి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం డైరెక్టర్ వి.ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్, ఇతర కౌన్సిలర్లు పాల్గొన్నారు

మందుబాబులకు అడ్డాగా ప్రభుత్వ కార్యాలయాలు

నిత్యం ఇదే పరిస్థితి .. సిబ్బంది అవస్థలు

రైతుసేవా కేంద్రం వద్ద మందుబాబులు తాగి వదిలేసిన సీసాలు, వ్యర్థాలు

ప్రజాశక్తి కోటవురట్ల : మండల కేంద్రంలో మండల పరిషత్ ఆవరణలోనొ ప్రభుత్వ కార్యాలయాలు మందుబాబులకు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదయం వేళల్లో బహిర్భూమికి వెళ్లే వాళ్ళు, సాయంత్రం సమయంలో మందుబాబులకు నెలవుగా మారిపోయింది. రాత్రివేళల్లో మందుబాబుల ఆగడాలకు, వారు చేస్తే చేష్టలకు ప్రతిరోజూ రైతు సేవా కేంద్రం, విలేజ్ క్లినిక్ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ విధులకు వచ్చిన తర్వాత ఆయా కార్యాలయాలను శుభ్రం చేసుకోవడమే మొదటి పనిగా ఉంటుందోనని ఆవేదన చెందుతున్నారు. మండల పరిషత్ ఆవరణలో ప్రధాన గేట్లు సక్రమంగా లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు. రూ.రెండు లక్షలు ఖర్చు పెట్టి ఇటీవల గేట్లు ఏర్పాటు చేసినా, వాటికి తాళాలు వేసే పరిస్థితి లేకపోవడంతో మందుబాబులు, ఆకతాయిలు ఇష్టారాజ్యంగా తమ అవసరాలకు కార్యాలయాలను వాడుకుంటున్నారని పలువురు అంటున్నారు దీంతో కార్యాలయాల ఆవరణలో విలువైన సామగ్రితోపాటు కొబ్బరి ఫలసాయం కూడా అన్యాక్రాంతం అవుతుంది, కార్యాలయ ఆవరణలో దాదాపు 100 వరకు కొబ్బరి చెట్లు ఉన్నాయని,కొబ్బరి పలసాయాన్ని ఇష్టానుసారంగా ఎవరికివారే దోచుకుంటున్నారని పలువురు అంటున్నారు. కార్యాలయానికి రాత్రి వేళల్లో నిఘాకు వాచ్‌మ్యాన్ ఏర్పాటు చేయడమో, లేకుంటే ఇక్కడున్న కొబ్బరిచెట్ల ఫలసాయాన్ని ఎవరో ఒకరికి బహిరంగ వేలం ద్వారా కట్టబెడితే, దాని ద్వారా ప్రభుత్వానికి ఆదాయంతోపాటు వారి సంరక్షణలో ప్రభుత్వ కార్యాలయాల్లో అసాంఘిక చర్యలకు అడ్డుకట్ట పడుతుందని పలువురు భావిస్తున్నారు. ఈ దిశగా అధికారులు ఎటువంటి చర్యలు చేపడతారోచూడాలి.

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో నర్సీపట్నం కళాకారుల కోలాట ప్రదర్శన

తిరుమలలో ప్రదర్శననిచ్చిన కోలాటబృందం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో నర్సీపట్నం మున్సిపాలిటీ చెందిన మహిళల కోలాట బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తిరుమల మాడవీధుల్లో సూర్యప్రభ ముందు నర్సీపట్నం నుంచి వెళ్లిన మహిళల కోలాట బృందం రాధాకృష్ణుల వేషధారణలో అద్భుతమైన కోలాట ప్రదర్శనతో భక్తుల మనసులను దోచుకున్నారు. తిరుమల శ్రీవారి సన్నిధిలో నర్సీపట్నం కీర్తితాకను ఇనుమడింపజేసిన మహిళా కోలాటబృందం కళాకారిణులను స్థానికులు అభినందనలు, ప్రశంసలతో ముంచెత్తుతున్నారు

ఈశ్వరరావుకు పరామర్శ

ప్రజాశక్తి- నక్కపల్లి : పాముకాటుకు గురై నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైస్ ఎంపిపి వెలగా ఈశ్వరరావును మంగళారం పాయకరావుపేట నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, పార్టీ నేత వీసం రామకృష్ణ మంగళవారం పరామర్శించారు. ఆసుపత్రికి వెళ్లి ఈశ్వరరావును కలిసి, అతని ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈశ్వరరావును పరామర్శించిన వారిలో పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

చెత్త కష్టాల నుంచి విముక్తి కల్పించాలి

✧ శాశ్వత డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలి

✧ సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీ వాసుల నిరసన

సిపిఎం ఆధ్వర్యంలో ముక్కుమూసుకుని నిరసన వ్యక్తం చేస్తున్న దళితులు

ప్రజాశక్తి - రావికమతం: ఊర్లోని చెత్తనంతా తమ జనావాసాల వద్ద వేసేస్తుండడంతో అపరిశుభ్రత, దుర్గంధం, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని అంబేద్కర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో శాశ్వత డంపింగ్‌యార్డు ఏర్పాటు చేసి తమకు చెత్త కష్టాల నుంచి విముక్తి కల్పించాలని వేడుకుంటున్నారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో డంపింగ్‌యార్డు వద్ద ముక్కుమూసుకుని అంబేద్కర్ కాలనీ వాసులు, దళితులు వినూత్నరీతిలో నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు మాట్లాడుతూ 6,500 పైచిలుకు జనాభా గలిగిన మండల కేంద్రంలో శాశ్వత డంపింగ్ యార్డ్ లేకపోవడంతో ఊర్లోని చెత్తనంతా ఎస్‌సి కాలనీ చెంతన తహాశీల్దార్ కార్యాలయం, హైస్కూల్‌కు వెళ్లే మార్గంలో వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుట్టలుగా పేరుకుపోయిన చెత్తతో అటుగా వెళ్లే వారు దుర్వాసనతో అవస్థలు పడుతున్నారని, అంతేకాకుండా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెత్తంతా తడిసి మురుగు, దుర్గంధమయంగా మారడంతోపాటు దోమలు విజృంభిస్తుండడంతో సమీప దళిత కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. క్షీణించిన పారిశుద్ధ్యం, దోమల బెడదతో వ్యాధులు ప్రబలుతాయని ఆందోళన

అనధికార డంపింగ్‌యార్డులో పేరుకుపోయిన చెత్త

చెందుతున్న దళితులు అనేకసార్లు చెత్త వల్ల కలిగే కష్టనష్టాలపై జిల్లా కలెక్టర్, స్థానిక తహాశీల్దార్, ఎంపిడిఒ, ఇతర అధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకుని, డంపింగ్‌యార్డును తరలించాలని వేడుకున్నా స్పందన లేకపోవడం దారుణమన్నారు. దుర్గంధంలో కాలనీలో ఉండలేకపోతున్నామని వాపోతున్నారు. గ్రామశివారున ఉండడం, దళితులమనే వివక్షతోనే చెత్తతో తాము పడుతున్న కష్టాలను అధికారులకు చెబుతున్నా స్పందించడం లేదని వారంతా ఆవేదన చెందుతున్నారన్నారు. ఇప్పటికే పలువురు డెంగీ, మలేరియా, ఇతర జ్వరాల బారిన పడి ప్రయివేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొంది కోలుకున్న పరిస్థితి ఉందని, పదేపదే వ్యాధులు ప్రబలుతూ దళితులను అల్లాడిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంతోపాటు ప్రతి శుక్రవారం డ్రైడే, స్వచ్ఛభారత్ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రభుత్వం, రావికమతంలో చెత్త కష్టాలు, శాశ్వత డంపింగ్ యార్డు ఏర్పాటు సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని గోవిందరావు ప్రశ్నించారు. .ఇటీవల వాలిమరక రవణమ్మ అనే మహిళ డెంగీ బారిన పడి, ఆస్పత్రి ఖర్చులకే రూ.10వేలు పెట్టాల్సి వచ్చిందని, బుడతల దేవుడమ్మ అనే మహిళ వడ్డీకి అప్పు తెచ్చి కొనుగోలు చేసిన గేదెలు వ్యాధుల బారిన పడి మృతి చెందాయని, ఇక విషజ్వరాలు, సీజనల్ వ్యాధుల బారిన పడి వారి లెక్కకు అంతేలేకుండా ఉందని గోవిందరావు మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించి, రావికమతంలో చెత్త సమస్యను పరిష్కరించాలని, శాశ్వత డంపింగ్‌యార్డు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అంబేద్కర్ కాలనీవాసులు వేడుకుంటున్నారు. నిరసనలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి చెవ్వేటి సూరిబాబు, రాజు వాలిశెట్టి రాజులమ్మ, బుడతల సత్యవతి, దళితులు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి తోడ్పాటు

హాకీ క్లబ్ సందర్శనలో శాఫ్ డైరెక్టర్లు

హాకీ క్రీడాకారులతో మాట్లాడుతున్నశాఫ్ డైరెక్టర్లు

ప్రజాశక్తి -నక్కపల్లి : నక్కపల్లి హాకీ క్రీడా మైదానాన్ని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్లు ఎంవి రమణారావు, పేరం రవీంద్రనాథ్, కొవ్వాసు జగదీశ్వరి బృందం మంగళవారం సందర్శించింది.. క్రీడా మైదానాన్ని పరిశీలించి, క్రీడాకారులతో మాట్లాడారు. క్రీడా మైదానంలో కోచ్‌లు ఇస్తున్న తర్ఫీదును క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని, ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ ద్వారా హాకీ క్రీడా మైదానాలను సందర్శించి, వాటి స్థితిగతులను పరిశీలించి హాకీ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం క్రీడాభివద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి, క్రీడా అసోసియేషన్లను, అక్కడి క్రీడాకారులను కలిసి, వారికి తగు సూచనలు, అవసరమైన సహకారం అందించడం ద్వారా ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు కార్యచరణ చేపట్టామన్నారు. నక్కపల్లి హాకీ క్రీడా మైదానంలో క్రీడాకారులకు మంచి శిక్షణ ఇస్తున్న కోచ్‌లను అభినందించారు.

బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు ఆధ్వర్యంలో డైరెక్టర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు చిన్న అప్పారావు,కార్యదర్శి కొల్లాటి తాతాజీ, మాజీ సీనియర్ క్రీడాకారులు రామచంద్రరావు, కోచ్ రాంబాబు, నానాజీ, శ్రీను, రంజిత్ పాల్గొన్నారు.

ఏలేరు కాలువలోకి మురుగునీరు

- పట్టించుకోని అధికారులు
- లక్షలాది మందికి అందిస్తున్న తాగునీరు సురక్షితమేనా?

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్

విశాఖ, అనకాపల్లి ప్రజలకు జివిఎంసి అందిస్తున్న తాగునీరు సురక్షితమేనా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఎందుకంటే విశాఖ, అనకాపల్లి ప్రాంత ప్రజలకు ప్రధాన తాగునీటి వనరుగా ఉన్న ఏలేరు కాలువలో అనకాపల్లి మండలం కొప్పాక వద్ద మురుగు నీరు నేరుగా కలిసిపోతుంది. ఊరు ఊరంతా వదిలేస్తున్న వ్యర్థ జలాలు ఈ కాలువలో కొన్నాళ్లుగా కలిసిపోతున్నా పట్టించుకునే నాథుడే లేరు.

తాగునీరు కలుషితమైతే వచ్చే రోగాలు అన్నీ ఇన్నీ కావు. ఒక విధంగా ప్రాణాలు పోగొట్టే ప్రాణాంతకర వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. టైఫాయిడ్, కలరా, డయేరియా వంటి జలజన్య వ్యాధులు కలుషిత నీటితోనే విస్తరిస్తాయి. మరి విశాఖ, అనకాపల్లి ప్రజలకు తాగునీటి వనరుగా ఉన్న ఏలేరు కాలువలో మురికి నీరు కలిసి పోతుంటే అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కాని దుస్థితి.

అనకాపల్లి ప్రాంత ప్రజలకు, విశాఖ నగరానికి తాగునీటి సరఫరా చేసే ప్రధాన వనరులలో ఏలేరు కాలువ ఒకటి. అనకాపల్లి, గాజువాక, కూర్మన్నపాలెం, విశాఖ నగరం పరిసర ప్రాంతాలకు ఈ నీటిని శుద్ధి చేసి తాగునీటి సరఫరా చేస్తారు. అలాంటి ఈ ప్రాణాధార కాలువలోకి కొప్పాక గ్రామస్తులు వాడుకనీరు మురుగు కాలువ ద్వారా కలుస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. ఈ నీటిని శుద్ధి చేసి తాగునీటి సరఫరా చేస్తున్నా, మురుగు మోతాదు అధికమైతే శుద్ధి వ్యవస్థలపై భారం పెరుగుతుంది. ఇప్పటికే చాలామంది మురికి నీరు తాగిన అవకాశముంది. దీని వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువ. పర్యవేక్షించాల్సిన ఇరిగేషన్, జీవీఎంసీ అధికారులు నిర్లక్ష్యం వహించడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఏలేరు కాలువలోకి మురుగునీరు వెళ్తున్న దృశ్యం

బాణసంచా తయారీ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని గంగవరం, గుల్లేపల్లి, మల్లునాయుడుపాలెం, ఫైర్ క్రాకర్స్ తయారీ కేంద్రాలను సబ్బవరం మండల కమిటీ తహశీల్దారు బి.చిన్నికృష్ణ, స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి.రామచంద్రరావు, కార్మికశాఖ అధికారి పి. సూర్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీఓ చైతన్య మంగళవారం పరిశీలించారు. ఈ కేంద్రాలకు లైసెన్స్ ఉన్నాయా? లేదా? దర్యాప్తు చేశారు. తయారీ కేంద్రాల్లో మందుగుండు సామాన్లు నిల్వ ఉన్నదా? లేదా? పరిశీలించారు. మందు గుండు సామాన్లు తయారు చేయడానికి అనుకూలమైన స్థలం ఉన్నదా? లేదా? పర్యవేక్షించారు. లైసెన్స్ లేనటువంటి బాణసంచా తయారు కేంద్రాలను తొలగించవలనిఒదిగా ఆదేశించారు. బాణసంచా తయారుదారులకు పలు భద్రత జాగ్రత్తలు, నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వీరయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాణసంచా తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు